ప్రజాశక్తి
ఆదివారం 7 మే 2023
5
శ్రీకాకుళం

రేపట్నుంచి వేసవి శిక్షణా శిబిరాలు

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యాన ఈనెల 8 నుంచి జూన్ 11వ తేదీ వరకు వేసవి శిక్షణ శిబిరాలను నిర్వహిస్తున్నట్లు జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్పర్సన్ సువ్వారి సువర్ణ తెలిపారు. శిక్షణ శిబిరాల పోస్టర్ను కార్యదర్శి వి.వి.జి.ఎస్ శంకరరావుతో కలిసి జిల్లా గ్రంథాలయంలో శనివారం ఆమె ఆవిష్కరించారు. ఈ శిబిరాలపై విస్తృత ప్రచారం చేసి విద్యార్థులు సద్వినియోగం చేసుకునేలా సభ్యులు తోడ్పాటు అందించాలని పిలుపునిచ్చారు. సమ్మర్ క్యాంపుల వల్ల పిల్లలకు సృజనాత్మకమైన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజలు భాగస్వాములు కావాలని కోరారు.

అ'ద్వితీయ'ం

విజయ సంకేతం చూపిస్తున్న సాయి విద్యామందిర్ విద్యార్థులు

- 'పది' ఫలితాల్లో రాష్ట్రంలో జిల్లా రెండో స్థానం
- 84.53 శాతం మంది విద్యార్థుల ఉత్తీర్ణత
- బాలికలు ముందంజ
- 94 పాఠశాలల్లో శతశాతం ఉత్తీర్ణత
- 595 మార్కులతో టాపర్గా యశస్వి భరద్వాజ్
- 594 మార్కులతో టాప్ లేపిన మిట్టు మహాపాత్రో

యశస్వి భరద్వాజ్
595/600

మిట్టు మహాపాత్రో
594/600

హర్షిత్ రాజ్
594/600

పైడి తనూజ
594/600

ప్రజాశక్తి - శ్రీకాకుళం ప్రతినిధి

పదో తరగతి ఫలితాల్లో రాష్ట్రస్థాయిలో జిల్లాకు రెండో స్థానం దక్కింది. పార్వతీపురం మన్యం జిల్లా 87.47 శాతంతో ప్రథమ స్థానంలో నిలవగా, 84.53 శాతంతో జిల్లాకు రెండో స్థానం దక్కింది. పరీక్షలకు 28,724 మంది హాజరు కాగా 24,279 మంది విద్యార్థులు పాసయ్యారు. ఫలితాల్లో బాలికలే పైచేయి సాధించారు. పలు యాజమాన్యాల కింద పనిచేస్తున్న పాఠశాలలూ మంచి ఫలితాలను సాధించాయి. బిసి, ఎస్సి వసతిగృహాల్లో చదువుకున్న విద్యార్థులు అత్యధిక మార్కులు పొంది సత్తా చాటారు. ఎపి మోడల్ స్కూల్, కెజిబివి పాఠశాలల విద్యార్థులూ ఉత్తమ ఫలితాలు సాధించారు. వ్యక్తిగత మార్కుల్లోనూ పలువురు విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. 596 మార్కులతో ఆమదాలవలస మండలం కొర్లకోటకు చెందిన యశస్వి భరద్వాజ్ జిల్లా టాపర్గా నిలిచాడు. పాతపట్నం ప్రభుత్వ పాఠశాలకు చెందిన మిట్టు మహాపాత్రో 595 మార్కులు సాధించి సత్తా చాటాడు.

జిల్లాలో ఈ ఏడాది ఏప్రిల్ మూడు నుంచి 18వ తేదీ వరకు నిర్వహించిన పదో తరగతి పరీక్షలకు జిల్లాలో మొత్తం 28,724 మంది విద్యార్థులు హాజరయ్యారు. వీరిలో 24,279 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. వీరిలో బాలికలు 14,023 మంది పరీక్షలు రాయగా, 12,152 మంది పాసయ్యారు. 86.48 శాతం ఉత్తీర్ణత సాధించారు. పరీక్షలకు 14,701 మంది బాలురు హాజరు కాగా, 12,152 మంది ఉత్తీర్ణత సాధించారు. బాలురు 82.66 శాతం మంది పాసయ్యారు. జిల్లాలో మొత్తం 558 ఉన్నత పాఠశాలలకు గానూ 94 పాఠశాలలు శత శాతం ఉత్తీర్ణత సాధించాయి. వాటిలో ప్రభుత్వ పాఠశాలలు 34 ఉండగా, ప్రయివేట్ పాఠశాలలు 60 ఉన్నాయి. జిల్లాలో సారవకోట ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు అత్యధికంగా 96.64 శాతం మంది ఉత్తీర్ణత సాధించగా, కొత్తూరు పాఠశాల విద్యార్థులు అత్యల్పంగా 67.35 శాతం మంది పాసయ్యారు.

జిల్లాలో 'పది' ఉత్తీర్ణతా శాతం వివరాలు

సంవత్సరం	హాజరైన విద్యార్థులు	ఉత్తీర్ణత చెందిన విద్యార్థులు	శాతం
2018-19	38,286	36,595	96.58
2019-20 (కరోనా)	38,283	38,283	100
2020-21 (కరోనా)	37,589	37,589	100
2021-22	35,944	28,116	78
2022-23	28,724	24,279	84.53

సత్తా చాటిన రెసిడెన్షియల్ విద్యార్థులు

పదో తరగతి పరీక్షలకు ఆంధ్రప్రదేశ్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్ (ఎపిఆర్ఇఐ) సొసైటీ స్కూళ్ల నుంచి 159 మంది పరీక్షలు రాయగా, అంతా పాసై శతశాతం ఫలితాలు సాధించారు. సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న ఎపిఆర్ఇఐ సొసైటీ పాఠశాలల నుంచి 546 మంది 472 మంది (86.45 శాతం) ఉత్తీర్ణులయ్యారు. గిరిజన సంక్షేమశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎపిఆర్ఇఐ సొసైటీ స్కూళ్ల నుంచి 68 మంది పరీక్షలు రాయగా 62 మంది (91.18 శాతం) పాసయ్యారు. గిరిజన సంక్షేమశాఖ నిర్వహిస్తున్న ఆశ్రమ పాఠశాలల నుంచి 733 మంది పరీక్షలు రాయగా, 618 మంది పాసయ్యారు.

యశస్వి భరద్వాజ్కు స్వీట్ తినిపిస్తున్న తల్లిదండ్రులు

ఫలితాల్లో 'ఆదర్శ'ంగా నిలిచిన విద్యార్థులు

పదో తరగతి ఫలితాల్లో కస్తూరిబా గాంధీ విద్యాలయాల విద్యార్థినులు సత్తా చాటారు. ఆర్థిక ఇబ్బందులు, తల్లిదండ్రులు కోల్పోయో, వలస వెళ్లడంతో ఆదరించే వారు లేక, ఇతర కష్టాల నడుమ చదువు సాగించి అత్యుత్తమ ఫలితాలు సాధించారు. జిల్లాలోని మొత్తం కెజిబివిల నుంచి 997 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 831 మంది (83.35 శాతం) మంది పాసయ్యారు. ఆదర్శ పాఠశాలల నుంచి 1249 మంది పరీక్షలు రాయగా 1179 మంది (94.40 శాతం) ఉత్తీర్ణత సాధించారు.

జిల్లా టాపర్గా యశస్వి భరద్వాజ్

పదో తరగతి ఫలితాల్లో ఆమదాలవలస మండలం కొర్లకోటకు చెందిన సనపల యశస్వి భరద్వాజ్ జిల్లా టాపర్గా నిలిచాడు. 600 మార్కులకు గానూ 595 మార్కులు సాధించాడు. శ్రీకాకుళం నగరం బలగలోని శ్రీచైతన్య స్కూల్లో పదో తరగతి విద్యను అభ్యసించాడు. తండ్రి సనపల ప్రభాకరరావు పార్వతీపురం మన్యం జిల్లా సీతంపేట ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలో కెమిస్ట్రీ లెక్చరర్గా పనిచేస్తున్నారు. తల్లి అనూష గృహిణి. ప్రస్తుతం ఆమదాలవలస పట్టణం బొడ్డేపల్లిపేటలోని కళింగనగర్లో నివాసం ఉంటున్నారు. ఐఐటి కంప్యూటర్ సైన్స్ చదవడమే తన లక్ష్యమని భరద్వాజ్ పేర్కొన్నాడు.

టాప్ లేపిన మిట్టు మహాపాత్రో

పాతపట్నం ప్రభుత్వ పాఠశాలకు చెందిన మిట్టు మహాపాత్రో 594 మార్కులతో టాప్ లేపాడు. పేదరికం వెంటాడుతున్నా చదువులో మేటిగా రాణించాడు. ఈయన తండ్రి రవి ప్రసాద్ మహాపాత్రో పాతపట్నంలోనే సైకిల్ షాపు నిర్వహిస్తున్నారు. తల్లి మమతా రాణి మహాపాత్రో గృహిణి. ఒకటి నుంచి ఐదో తరగతి వరకు పాతపట్నంలోని కంద్రవీధిలోని స్కూల్లో చదివాడు. ఆరు నుంచి పదో తరగతి వరకు పాతపట్నం ప్రభుత్వ పాఠశాలతో విద్య నభ్యసించాడు. ట్రిపుల్ ఐటిలో సీటు సాధించి బిటెక్ చేయడమే తన లక్ష్యమని తెలిపాడు. ప్రధానోపాధ్యాయుడు మణికుమార్, అన్ని సబ్జెక్టుల ఉపాధ్యాయుల ప్రోత్సాహం వల్లే తను మంచి మార్కులు సాధించగలిగానని చెప్పాడు. ప్రభుత్వ పాఠశాలలో చదివి జిల్లాలో రెండో స్థానంలో నిలిచిన మిట్టును కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ ప్రశంసించారు.

'బిసి' విద్యార్థుల విజయభేరి

జిల్లాలో బిసి వసతిగృహాల్లో చదువుతున్న విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించారు. జిల్లాలో 63 వసతిగృహాల నుంచి 895 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా, వారిలో 720 మంది పాసయ్యారు. మొత్తం 80.45 శాతం ఉత్తీర్ణత సాధించారు. వీరిలో 495 మంది ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణత చెందగా 161 మంది ద్వితీయ శ్రేణి, 66 మంది తృతీయ శ్రేణిలో పాసయ్యారు. 12 వసతిగృహాలు శతశాతం ఫలితాలు సాధించాయి. తాడివలస వసతిగృహంలో చదివిన టి.హరీష్ అత్యధికంగా 575 మార్కులు సాధించారు.

ప్రభుత్వ పాఠశాల్లో 70 శాతం ఉత్తీర్ణత

ప్రభుత్వ పాఠశాలల నుంచి 2,571 మంది పరీక్షలు రాయగా 1818 మంది (70.71 శాతం) పాసయ్యారు. జిల్లాపరిషత్ పాఠశాలల నుంచి మొత్తం 14,364 మంది పరీక్షలు రాయగా 11,733 మంది (81.68 శాతం) పాసయ్యారు. మున్సిపల్ పాఠశాలలకు చెందిన 1167 మంది పరీక్షలకు హాజరు కాగా 853 మంది (73.09 శాతం) ఉత్తీర్ణత సాధించారు. ప్రయివేట్ అన్ ఎయిడెడ్ స్కూళ్ల నుంచి 6,490 మంది పరీక్షలకు హాజరు కాగా 6,183 మంది (95.27 శాతం) ఉత్తీర్ణు లయ్యారు.

హర్షిత్ రాజ్కు 594 మార్కులు

వలాన మండలం బ్రాహ్మణ తర్లాకు చెందిన హర్షిత్ రాజ్ 594 మార్కులు సాధించారు. ఈయన ఎల్కెజి నుంచి పదో తరగతి వరకు కాశీబుగ్గలోని శ్రీ చైతన్య స్కూల్లో చదివారు. తండ్రి రమేష్ రాజు బంగారం వ్యాపారం చేస్తున్నారు. తల్లి లక్ష్మి గృహిణి. ఐఐటి చేయాలన్నది తన లక్ష్యమని పేర్కొన్నాడు.

డాక్టర్ కావాలన్నదే లక్ష్యం

శ్రీకాకుళం నగరం పిఎన్ కాలనీకి చెందిన పైడి తనూజ 594 మార్కులు సాధించారు. తండ్రి అన్నంనాయుడు వెంకటేశ్వర ఇంజినీరింగ్ కళాశాలలో ల్యాబ్ అసిస్టెంట్గా పనిచేస్తున్నారు. తల్లి గోవిందమ్మ శ్రీకాకుళం మండలం ఇప్పిలి ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్నారు. డాక్టర్ కావాలన్నదే తన లక్ష్యమని తనూజ పేర్కొంది.

ఇంజినీరింగ్ చేయాలనుకుంటున్నాను

శ్రీకాకుళం నగరానికి చెందిన మైలవరపు వివేక్ 594 మార్కులు సాధించాడు. వివేక్ తండ్రి ఎన్.వి.ఎస్.ఎస్ ప్రసాదరావు గార జిల్లా పరిషత్ హైస్కూల్లో ఉపాధ్యాయుడుగా పనిచేస్తున్నారు. తల్లి అరుణ గృహిణి. ఇంజినీరు కావాలని వివేక్ ఆకాంక్షిస్తున్నాడు.

ఐఐటి చదవాలనుకుంటున్నాను

శ్రీకాకుళం నగరం చంపాగల్లివీధికి చెందిన జామి అక్షయకు 593 మార్కులు వచ్చాయి. తండ్రి సుమంత్ బాబు వ్యాపారి కాగా, తల్లి ప్రశాంతి గృహిణి. ఐఐటిలో ఇంజినీరింగ్ చదవాలన్నదే తన లక్ష్యమని అక్షయ చెప్తోంది.

'మోచా' తుపానుపై అప్రమత్తం

తుపాను ప్రత్యేక అధికారి సిద్ధార్థ్ జైన్

ప్రజాశక్తి - శ్రీకాకుళం

మోచా తుపానుపై అధికారులు అప్రమత్తంగా ఉండాలని సర్వే, భూ రికార్డుల కమిషనర్, తుపాను ప్రత్యేక అధికారి సిద్ధార్థ్ జైన్ జిల్లా అధికారులను ఆదేశించారు. మోచా తుపానుపై అధికారులు చేపట్టాల్సిన చర్యలపై కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్తో కలిసి శనివారం సమీక్షించారు. మొక్కజొన్న పంటను సత్వరమే కొనుగోలు చేయాలన్నారు. సంచులు, కూలీలు లేరని సాకులు చెప్పరాదని, రవాణా వాహనాలు వచ్చి ఉన్నా లోడింగ్ కాలేదని రైతుల నుంచి ఎటువంటి ఫిర్యాదులు అందరాదన్నారు. మార్క్ఫెడ్ జిల్లా మేనేజర్ పర్యవేక్షణలో మండలాల వారీగా సేకరించే మొక్కజొన్న వివరాలు, మ్యాపింగ్ వివరాలను అందించాలని చెప్పారు. విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్ఫార్మర్లు అన్ని సబ్ స్టేషన్లలో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. సముద్రతీర ప్రాంతాలైన 11 మండలాల అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. తుపాను సమయంలో అధికారులు, సిబ్బంది ఎటువంటి సెలవులు వినియోగించుకోరాదని తెలిపారు. నదీ పరివాహక ప్రాంతాల్లో వర్షపాతం ఎక్కువగా నమోదైతే, లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాల్సి ఉంటుందన్నారు. తుపాను సమయంలో అధిక వర్షాల వల్ల గొర్రెలు, మేకలు చనిపోతున్నాయని పశుసంవర్ధకశాఖ సంయుక్త సంచాలకులు ప్రత్యేక అధికారికి వివరించగా, ఈ విషయమై అధికారులను అప్రమత్తం చేయాలని ఆదేశించారు. ఎఎస్పి టి.పి విఠలేశ్వర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని పోలీస్స్టేషన్లలోని సిబ్బందిని అప్రమత్తం చేశామన్నారు. అనంతరం శాఖల వారీ చేపడుతున్న తుపాను సహాయక చర్యల వివరాలను ఆదివారం నాటికి కలెక్టర్ వారికి సమర్పించాలని తెలిపారు. తుపాను సహాయక చర్యల కోసం కలెక్టరేట్లో కంట్రోల్ రూమ్ నంబరు 08942 240557 ఏర్పాటు చేసినట్లు చెప్పారు.

పారిశ్రామికాభివృద్ధి దిశగా అడుగులు

పశుసంవర్ధక శాఖ మంత్రి అప్పలరాజు

ప్రజాశకి - పలాస

దేశంలో జీడిపప్పు ఉత్పత్తిలో రెండో స్థానంలో ఉన్న పలాస-కాశీబుగ్గ పారిశ్రామికాభివృద్ధి దిశగా అడుగులు వేస్తోందని రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి సీదిరి అప్పలరాజు అన్నారు. పలాస ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో పలాస కాష్యూ మాన్యుఫ్యాక్చర్స్ అసోసియేషన్ (పిసిఎంఎల), హర్షిత్ ఇండస్ట్రియల్ ట్రేడ్ ఎగ్జిబిషన్ ఆధ్వర్యాన నిర్వహించిన కాష్యూ ఎక్స్పో స్టాల్ను శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఇటువంటి ఎక్స్పోలు గతంలో ఒడిశా, చెన్నై, ముంబై, బెంగుళూరు, హైదరాబాద్ వంటి మహా నగరాల్లోనే ఏర్పాటు చేసే వారని చెప్పారు. అటువంటి కార్యక్రమాన్ని పిసిఎంఎ నాయకత్వాన పలాసలో ఏర్పాటు చేయడం గర్వకారణమన్నారు. జీడి వరిశ్రమలకు కార్మికులే మూలస్తంభాలని చెప్పారు. జీడి పరిశ్రమ అభివృద్ధికి అవసరమైన సహాయ సహకారాలు అందిస్తానన్నారు. ఇందులో భాగంగా జంట పట్టణాలకు సమీపంలో రామకృష్ణాపురం వద్ద కొత్త పారిశ్రామికవాడను ఏర్పాటు చేసేందుకు వైసిపి ప్రభుత్వ హయాంలో అన్ని పనులు పూర్తి చేసినట్లు తెలిపారు. ఎపిఐఐసికి స్థలాన్ని అప్పగించినట్లు చెప్పారు. నూతనంగా వ్యాపార రంగంలోకి ప్రవేశించే యువతకు ప్రోత్సాహం ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఎక్స్పో స్టాల్లో ప్రదర్శించిన యంత్రాలు జీడి వ్యాపారస్తులకు చాలా ఉపయుక్తంగా ఉంటుందన్నారు. ఇటువంటి కార్యక్రమం ద్వారా టెక్నాలజీపై మరింత అవగాహన ఏర్పడి వ్యాపారస్తులకు మంచి లబ్ధి చేకూరుతుందన్నారు. కార్యక్రమంలో పలాస-కాశీబుగ్గ మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు, ఎఎంసి చైర్మన్ పి.వి సతీష్, మందస ఎంపిపి డి.దానయ్య, పలాస మున్సిపల్ మాజీ చైర్మన్ కోత పూర్ణచంద్రరావు, ఎంపిపి ప్రతినిధి ఉంగ సాయికృష్ణ, పిసిఎంఎ అధ్యక్షులు మల్లా సురేష్ కుమార్, కార్యదర్శి కొంచాడ శివకృష్ణ, కోశాధికారి పొట్నూరు రవికాంత్, బెల్లాల నారాయణమూర్తి, పారిశ్రామికవాడ అసోసియేషన్ అధ్యక్షులు మల్లా రామేశ్వరం, కార్యదర్శి తూముల శ్రీను, కాశీబుగ్గ సిఐ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఎక్స్పో స్టాల్ను ప్రారంభిస్తున్న మంత్రి అప్పలరాజు

అరసవల్లిని సందర్శించిన హైకోర్టు న్యాయమూర్తి

శ్రీకాకుళం అర్బన్ : అరసవల్లి సూర్యనారాయణ స్వామి ఆలయాన్ని హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బి.ఎస్ భానుమతి శనివారం సందర్శించారు. ఆలయ ప్రధాన అర్చకులు ఇప్పిలి శంకరశర్మ, ఇఒ వి.హరి సూర్యప్రకాష్ పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో స్వామి వారికి నిర్వహించే పలు సేవల్లో పాల్గొన్నారు. ఆలయ ప్రాంగణం లోని అనివెట్టి మండపంలో స్వామివారి శేష వస్త్రాలతో పాటు స్వామి వారి జ్ఞాపికను అందజేశారు. ఆమెతో పాటు జిల్లా ప్రధాన న్యాయమూర్తి జునైద్ అహ్మద్ మౌలానా, ఆలయ సూపరింటెండెంట్ కె.వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

అధికార పర్యటనలో భాగంగా జిల్లాకు వచ్చిన హైకోర్టు జడ్జి, శ్రీకాకుళం జిల్లా అడ్మినిస్ట్రేటివ్ జడ్జి బి.ఎస్ భానుమతిని కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్, ఎస్పి జి.ఆర్ రాధిక నగరంలోని ఆర్అండ్బి అతిథిగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలను అందజేశారు. జిల్లా ఫ్యామిలీ కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ వాన కృష్ణచంద్ ఆధ్వర్యాన పిపిల బృందం మర్యాదపూర్వకంగా కలిశారు.

జూన్ 15 నాటికి ఉద్దానం ప్రాజెక్టు సిద్ధం

- పనుల్లో జాప్యం జరిగితే ఇంజినీర్లదే బాధ్యత
- మత్స్యశాఖ మంత్రి అప్పలరాజు

ప్రజాశక్తి - శ్రీకాకుళం

సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి అప్పలరాజు

ఉద్దానం ప్రాంతంలో సుమారు రూ.700 కోట్ల వ్యయంతో నిర్మితమవుతున్న ప్రాజెక్టును ఎట్టి పరిస్థితుల్లోనూ జూన్ 15వ తేదీకి సిద్ధం కావాలని రాష్ట్ర మత్స్య, పశుసంవర్ధక శాఖ మంత్రి సీదిరి అప్పలరాజు ఇంజినీర్లను ఆదేశించారు. ప్రాజెక్టు పనులు పూర్తయితే ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రారంభించేందుకు జిల్లాకు రానున్నట్లు తెలిపారు. ఉద్దానం ప్రాజెక్టు పనుల పురోగతిపై కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్తో కలిసి కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో మంత్రి శనివారం సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఈ ప్రాజెక్టుకు ఉన్న ప్రాధాన్యతను ఇంజినీరింగ్ అధికారులు గుర్తెరిగి ప్రగతిని కనబరచాలని పిలుపునిచ్చారు. పైపులైన్లు, పంపుసెట్లు, విద్యుత్, భూ సమస్యలు, ఇతర సమస్యలను గుర్తించి పరిష్కార దిశగా కృషి చేయాలని ఆదేశించారు. జూన్ ఐదో తేదీ నాటికి పూర్తయిన పనుల ప్రగతిని తమకు వివరించాలని సూచించారు. ఇందుకు సంబంధిత అధికారులందరూ సమన్వయంతో, ప్రణాళికాబద్ధంగా పనిచేయాలన్నారు.

కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ మాట్లాడుతూ ఉద్దానం ప్రాజెక్టు పనులు మరింత వేగవంతం కావాలని ఇంజినీర్లను ఆదేశించారు. ఉప కార్యనిర్వాహక, కార్యనిర్వాహక ఇంజినీర్లు వారికి అప్పగించిన పనులను సకాలంలో పూర్తి చేయాలని, లేకుంటే వారే బాధ్యత వహించాలని హెచ్చరించారు. ముఖ్యమంత్రి దీనిపై ప్రత్యేక దష్టి సారించినందున సకాలంలో పనులు పూర్తి కావాలన్నారు. పెండింగ్ బిల్లుల చెల్లింపుల వివరాలను తమకు సమర్పించాలని చెప్పారు. ప్రయివేటు వ్యక్తుల భూముల్లో పైపులైన్లు వేయాల్సి వస్తే న్యాయపరమైన చెల్లింపులు చేస్తామని, పనులకు ఆటంకం కలిగిస్తే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. జూన్ ఐదో తేదీ నాటికి ప్రగతిని వివరించాలని స్పష్టం చేశారు. సమావేశంలో గ్రామీణ నీటి సరఫరా విభాగం పర్యవేక్షక ఇంజినీర్ టి.ఎస్ ప్రసాద్, ఉప కార్యనిర్వాహక, కార్యనిర్వాహక ఇంజినీర్లు తదితరులు పాల్గొన్నారు.

మొక్కజొన్న కొనుగోలు వేగవంతం

ప్రజాశక్తి - లావేరు

మాట్లాడుతున్న సిద్ధార్థ్ జైన్

రైతుల వద్ద ఉన్న మొక్కజొన్న పంటను త్వరితగతిన కొనుగోలు చేయాలని జగనన్నకు చెబుదాం జిల్లా ప్రత్యేకాధికారి, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ కమిషనర్ సిద్ధార్థ్ జైన్ అధికారులను ఆదేశించారు. మండలంలోని గురుగుబిల్లి రైతుభరోసా కేంద్రాన్ని శనివారం తనిఖీ చేసిన అనంతరం రైతులతో మాట్లాడారు. మొక్కజొన్న పంటకు సంబంధించి ఒక్కసారిగా మద్దతు ధర తగ్గిపోవడంతో పంటను కళ్లాల్లోనే నిల్వ ఉంచుకోవాల్సిన దుస్థితి నెలకొందని పలువురు రైతులు వాపోయారు. ఇటీవల కురిసిన వర్షాలకు పంటను దాచుకోవడానికి నానా ఇబ్బందులు పడ్డాయని చెప్పారు. గోనె సంచులు సకాలంలో అందించాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం క్వింటాకు రూ.1962 మద్దతు ధర ప్రకటించిందని తెలిపారు. రైతుల వద్ద నుంచి మొక్కజొన్న కొనుగోలు చేసి సకాలంలో ఖాతాలకు నగదు జమ చేయాలన్నారు. వెటర్నరీ అసిస్టెంట్ ఆరు నెలలుగా విధులకు హాజరు కావడం లేదని రైతులు ఫిర్యాదు చేయగా, తక్షణమే సస్పెండ్ చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం గ్రామంలో సమస్యలపై ఆరా తీశారు. గ్రామంలో 40 బోర్లు ఉన్నందున లో ఓల్టేజ్ సమస్య ఉందని రైతులు ఫిర్యాదు చేయగా 100 కె.వి ట్రాన్స్ఫార్మర్ను ఏర్పాటు చేయాలని విద్యుత్ శాఖ డిఇని ఆదేశించారు. అనంతరం సర్వేపై ఆరా తీసిన ఆయన ఇప్పటికే 400 స్టోన్స్ వచ్చాయని, మిగిలినవి సోమవారానికి వస్తాయని సిబ్బంది తెలిపారు. జిల్లాలో ఉద్యాన పంటల విస్తీర్ణం బాగుందని, పామాయిల్ తదితర లాభసాటి పంటలపై రైతులు దృష్టిసారించేలా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో వ్యవసాయశాఖ జెడి శ్రీధర్, ఆర్.వి.వి ప్రసాద్, ఎపిఎంఐపి పీడీ శ్రీనివాసరావు, మార్క్ఫెడ్ డిఎం రమణి, రణస్థలం డివిజన్ ఎడిఎ వి.శ్రీనివాసరావు, ఎఒ మహేష్నాయుడు తదితరులు పాల్గొన్నారు.

17న మినీ మహానాడు

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

టిడిపి మినీ మహానాడును ఈనెల 17న నిర్వహించనున్నట్లు ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు కూన రవికుమార్ తెలిపారు. కీ.శే నందమూరి తారక రామారావు శతజయంతి వేడుకలను అదే రోజు టిడిపి జిల్లా కార్యాలయంలో ఘనంగా నిర్వహించనున్నట్లు చెప్పారు. నగరంలోని టిడిపి జిల్లా కార్యాలయంలో శత జయంతి వేడుకల నిర్వహణతో పాటు మినీ మహానాడు కార్యక్రమం ఏర్పాట్లపై శనివారం నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. ఎన్టిఆర్ శతజయంతి వేడుకలు 17న మధ్యాహ్నం మూడు గంటలకు ప్రారంభమవుతాయన్నారు. తొలుత ప్రతినిధుల నమోదు, ఎన్టిఆర్ డాక్యుమెంటరీ చిత్ర ప్రదర్శన, సాంస్కృతిక కార్యక్రమాల్లో స్వాతి సోమనాథ్ బృందం నృత్య ప్రదర్శన అనంతరం ఎన్టిఆర్పై కళాత్మక నృత్యరూపకాన్ని ప్రదర్శించనున్నట్లు తెలిపారు. అనంతరం నటులను సత్కరించనున్నట్లు చెప్పారు. సాహితీ, విద్య, రాజకీయ రంగాల నుంచి ప్రముఖులను సత్కరించనున్నట్లు తెలిపారు. నియోజకవర్గం నుంచి ఏడుగురు చొప్పున సీనియర్ కార్యకర్తలను సత్కరిస్తామన్నారు. అనంతరం మినీ మహానాడు సభ మొదలవుతుందని వివరించారు. ఈనెల 16వ తేదీ వరకు గ్రామాల్లో ఎన్టిఆర్ నటించిన సినిమాలను ప్రదర్శిస్తున్నట్లు తెలిపారు. సభకు హాజరైన ప్రతిఒక్కరూ పసుపు దుస్తులతో హాజరు కావాలని కోరారు. అనంతరం సభా నిర్వహణకు కమిటీలను నియమించారు.

రెడ్క్రాస్ ద్వారా మరిన్ని సేవలు

శ్రీకాకుళం అర్బన్ : రెడ్క్రాస్ ద్వారా మరిన్ని సేవలు అందుబాటులోకి తీసుకురావాల్సిన అవసరం ఉందని కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ అన్నారు. ప్రపంచ తలసేమియా దినోత్సవాన్ని పురస్కరించుకుని రెడ్క్రాస్ ఆధ్వర్యాన బ్లడ్ బ్యాంకు ఆవరణలో నూతనంగా ఏర్పాటు చేసిన సింగిల్ డోనర్ ప్లేట్లెట్ యంత్రాన్ని శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగిల్ డోనర్ అందించిన ప్లేట్లెట్లు అతి తక్కువ సమయంలో రోగులకు అందజేసేందుకు వీలుందన్నారు. ఉద్దానం ప్రాంతంలో రెడ్క్రాస్ ఆధ్వర్యాన బ్లడ్ బ్యాంకు ఏర్పాటు చేసేందుకు కృషి చేయాలన్నారు. అనంతరం తలసేమియాతో చికిత్స పొందుతున్న వారికి పోషకాహార కిట్లను అందజేశారు. కార్యక్రమంలో రెడ్క్రాస్ చైర్మన్ పి.జగన్మోహనరావు, డిఎంహెచ్ఒ బి.మీనాక్షి, డిప్యూటీ డిఎంహెచ్ఒ అనురాధ, సుధీర్, జిల్లా పౌర సంబంధాల అధికారి కె.బాలమాన్సింగ్, నిక్కు అప్పన్న తదితరులు పాల్గొన్నారు.

ఎస్సి, ఎస్టిల సమస్యలపై ప్రత్యేక దృష్టి

శ్రీకాకుళం అర్బన్ : జిల్లాలో ఎస్సి, ఎస్టిల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధను కనబరుస్తోందని కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ అన్నారు. జిల్లా యంత్రాంగం, పోలీస్, సంబంధిత శాఖలు ప్రత్యేక దృష్టిని సారిస్తూ సత్వర న్యాయం అందించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఎస్సి, ఎస్టి అట్రాసిటీ కేసులపై తక్షణ స్పందన వల్ల ఈ ఏడాది జనవరి నుంచి ఏప్రిల్ వరకు ఫిర్యాదులు తగ్గుముఖం పట్టడంతో పాటు బాధిత కుటుంబాలకు సకాలంలో పరిహారం అందించినట్లు చెప్పారు. సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యాన ఎస్సి, ఎస్టి అత్యాచార నిరోధక చట్టం, అట్రాసిటీ కేసులపై విజిలెన్స్ అండ్ మోనటరింగ్ కమిటీ సమావేశాన్ని కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్యాంకు ఖాతాల మ్యాపింగ్ కారణంగా అట్రాసిటీ కేసుల పరిహారం చెల్లింపుల్లో కాస్త జాప్యమవుతోందని, ఈ విషయాన్ని బాధితులకు వివరించాలని సభ్యులను కోరారు. సమావేశంలో ఎస్పి జి.ఆర్ రాధిక, ఎఎస్పి టి.పి విఠలేశ్వర్, సబ్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి, డిఎస్పిలు వై.శృతి, జి.నాగేశ్వరరెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి ఎం.రాజేశ్వరి, ఆర్డిఒలు బి.శాంతి, సీతారామారావు, ఎస్సి కార్పొరేషన్ ఇడి కె.రామారావు, డిపిఒ వి.రవికుమార్, కమిటీ సభ్యులు, పలు శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సర్టిఫికేట్ల మంజూరులో జాప్యం వద్దు

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

ప్రయివేట్ జూనియర్ కళాశాలలు పొందే సేఫ్టీ, స్ట్రక్చరల్ సౌండ్నెస్, శానిటరీ సర్టిఫికేట్ల మంజూరులో జాప్యం వద్దని కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ అధికారులను ఆదేశించారు. అఫ్లియేషన్, అకడమిక్ ఇన్స్పెక్షన్ తదితర అంశాలపై ప్రయివేటు జూనియర్ కళాశాలల యాజమాన్యాలు, కరస్పాండెంట్లతో కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో శనివారం సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వంద కళాశాలలు ఉండగా, అఫ్లియేషన్ కోసం ఇప్పటికే దరఖాస్తు చేసుకున్న 26 జూనియర్ కళాశాలల్లో ఈ నెల 15 నాటికి తనిఖీలు పూర్తి చేయాలని ఆదేశించారు. వాటి నివేదికను కమిటీ ఆమోదంతో ప్రభుత్వానికి పంపనున్నట్లు చెప్పారు. మిగిలిన కళాశాలల యాజమాన్యాలు వెంటనే ప్రభుత్వం నిర్దేశించిన రుసుమును చెల్లించాలని, అటువంటి కళాశాలలకు తనిఖీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అఫ్లియేషన్ లేని కళాశాలల్లో అడ్మిషన్లు ఉండబోవన్న సంగతిని యాజమాన్యాలు గుర్తించాలన్నారు. ఇంటర్ ఫలితాల్లో జిల్లా 11వ స్థానంలో ఉందని, దాన్ని ప్రథమ స్థానంలో నిలిపేందుకు ప్రయివేటు కళాశాలల యాజమాన్యాలు కృషి చేయాలని కోరారు.

ఆర్ఐఒ ఎస్.తవిటినాయుడు మాట్లాడుతూ జిల్లాలో 100 కళాశాలలు ఉండగా, అందులో 76 కళాశాలలు యాక్టివ్గా పనిచేస్తున్నట్లు చెప్పారు. ఈ కళాశాలలన్నీ అఫ్లియేషన్ చేసుకోవాల్సి ఉందన్నారు. సమావేశంలో ఎఎస్పి టి.పి విఠలేశ్వర్, డివిఇఒ కె.ప్రకాశరావు, జిల్లా అగ్నిమాపకశాఖ అధికారి వీరభద్రరావు, విద్యాసంస్థల కరస్పాండెంట్లు ఎస్.మోహనరావు, జామి భీమశంకరరావు, పలు జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్స్ తదితరులు పాల్గొన్నారు.

మరిన్ని వార్తల కోసం
epaper.prajasakti.com

CHANGE OF MY WIFE NAME

I, HEMASUNDARA RAO BADDA, Army No.15320661M, Rank: HAV, Resident of Kuntikota Village, Mandasa Mandalam, Srikakulam District, AP, PIN: 532242. I have changed my wife name from B.RANI to BADDA RANI and my wife DOB 15-08-1987 vide affidavit dated 06-05-2023 before Advocate and Notary Public, Udayapuram, Palasa, Concerned Note.

'పది'లో మెరిశారు

అభినందిస్తున్న తులసీదాస్‌రెడ్డి

'స్వర్ణభారతి' విజయఢంకా

ఇచ్ఛాపురం : పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో స్థానిక స్వర్ణభారతి విద్యా సంస్థలకు చెందిన విద్యార్థులు విజయఢంకా మోగించారు. వై.స్వాతిరెడ్డి 579, పి.లావణ్యరెడ్డి 578, పి.శ్రావణి 569 మార్కులు సాధించారు. విజేతలకు విద్యా సంస్థల చైర్మన్ చాట్ల తులసీదాస్‌రెడ్డి స్వీట్లు తినిపించి అభినందించారు. 11 మంది విద్యార్థులు 500 మార్కులకు పైగా ఉత్తీర్ణత సాధించారని అన్నారు.

సత్తా చాటిన 'విశ్వశాంతి' విద్యార్థులు

పోలాకి: పదో తరగతి ఫలితాల్లో పోలాకి కేంద్రంలోని విశ్వశాంతి హైస్కూల్ 96 శాతం ఉత్తీర్ణత సాధించిందని పాఠశాల డైరెక్టర్ మెట్ట ఊర్మిళ తెలిపారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు అభినందనలు తెలిపారు. దూడ శివ 584, కె.ముఖేష్ 582, అరుణ్‌కుమార్ 582, కొన్ని రాంబాబు 580 మార్కులు సాదించారని తెలిపారు. 570 మార్కులు పైబడిన వారు 15 మంది, 550 మార్కులు పైబడిన వారు 30 మంది, 500 మార్కులు పైబడిన వారు 57 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని అన్నారు. కార్యక్రమంలో పాఠశాల వ్యవస్థాపకులు మెట్ట జనార్ధనరావు, ఉపాధ్యాయులు ఎం.అప్పలనాయుడు, చంద్రరావు పాల్గొన్నారు.

చాణుక్య...

పిన్నింటిపేటలోని చాణక్య హైస్కూల్‌లో కె.కుమార్ 562, బి.వంశీ 540 మార్కులు సాధించారని డైరెక్టర్ మెట్ట వైకుంఠరావు తెలిపారు. 500 పైబడిన వారు 20 మంది ఉత్తీర్ణత సాధించారని అన్నారు.

అరుణోదయ...

పిన్నింటిపేటలో అరుణోదయ హైస్కూల్‌లో కూన వాసవి 559 సాధిరని పాఠశాల డైరెక్టర్ హెచ్.శ్రీరాములు తెలిపారు. 500 పైబడిన వారు 8 మంది విద్యార్థులు ఉన్నారని అన్నారు. ప్రతిభ కనబరిచిన వారికి అభినందనలు తెలిపారు.

శారద...

పోలాకిలోని శారద హైస్కూల్ ఎస్.శ్రీధర్ 552, ఎం.చిరంజీవి 547, వికాష్‌రెడ్డి 531 మార్కులు సాధించారని డైరెక్టర్ కె.శ్రీకాంత్ తెలిపారు. అలాగే 500 మార్కులు పైబడిన వారు 12 మంది ఉన్నారని అన్నారు.

అభినందనలు తెలుపుతున్న గణపతిరావు

'ప్రగతి' విజయకేతనం

పోలాకి : ఈ ఏడాది పదో తరగతి ఫలితాల్లో పిర్యాగ్రహరంలో ఉన్న ప్రగతి హైస్కూల్ శతశాతం ఉత్తీర్ణత సాధించిందని పాఠశాల డైరెక్టర్ ఐ.గణపతిరావు తెలిపారు. ఈ మేరకు అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు పుష్పగుచ్ఛం ఇచ్చి అభినందనలు తెలిపారు. జి.అలేఖ్య 584, చింతా డ లావణ్య, జి.జోష్నకి 580 మార్కులు సాధించారని తెలిపారు. 570 పైబడిన విద్యార్థులు 8 మంది, 550 పైబడిన వారు 14 మంది, 500 మార్కులు పైబడిన వారు 34 మంది ఉన్నారని అన్నారు.

ప్రయివేటు పాఠశాలల విద్యార్థుల ప్రతిభ

పలాస : మదర్ థెరీసా స్కూల్ లో 42 మంది విద్యార్థులు గాను 41 మంది ఉత్తీర్ణత సాధించారు. పుష్య లిఖిత 579 మార్కులు సాధించారు. మేధా స్కూల్‌లో 29 మందికి 27 ఉత్తీర్ణత సాధించారు. యవ్వారి లోహిత్ 542 మార్కులు సాధించారు. సత్యసాయి విద్యా విహార్ 30 మంది విద్యార్థులు గాను, 30 మంది ఉత్తీర్ణత సాధించారు. కె.హిమేష్ 585 మార్కులు సాధించారు. స్మార్ట్ స్కూల్ 21 మందికి 20 ఉత్తీర్ణత సాధించారు. ఎం.సాయి నోమిత, టి.రాధిక 585 మార్కులు సాధించారు. సాయి శిరీష 38 మందికి 38 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. పోలాకి వేదవ్యాసు 585 మార్కులు సాధించారు. టెక్కలి పట్నంశ్రీసాయి పాఠశాల లో 32 మందికి 32 మంది ఉత్తీర్ణత సాధించారు. మద్దిల జీవిత 577 మార్కులు సాధించింది. గురుకుల విద్యాలయం 62 మందికి 60 మంది ఉత్తీర్ణత సాధించారు. పైలశ్రీ జోత్స్న 587 మార్కులు సాధించింది. గౌతమ్ స్కూల్ 27 మందికి 23 ఉత్తీర్ణత సాధించారు. టి.నాగేశ్వరి 563 మార్కులు సాధించింది. లిటిల్ ఏంజెల్ స్కూల్‌లో రిషిత్ 518 మార్కులు సాధించారు.

'గీతాంజలి' టాపర్ నిఖిల్ సాయికృష్ణ

నిఖిల్ సాయికృష్ణ

పదో తరగతి ఫలితాల్లో నగరంలోని గీతాంజలి స్కూల్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. నిఖిల్ సాయి కృష్ణ 588 మార్కులు సాధించి పాఠశాలకు టాపర్‌గా నిలిచారు. 41 మంది 550 మార్కులకు పైగా, 500 నుంచి 549 మార్కులకు పైగా 56 మంది ఉత్తీర్ణత సాధించారు. వీరికి కరస్పాండెంట్ సనపల ఉమాదేవి, పద్మ, ప్రధానోపాధ్యాయులు సింగూరు రాజు అభినందనలు తెలిపారు.

విద్యార్థులతో ప్రిన్సిపాల్ పద్మ, డీన్ నాగరాజు

'రవీంద్రభారతి' విజయదుందుభి

టెక్కలి : టెక్కలి రవీంద్రభారతి పాఠశాలలో పదో తరగతి ఫలితాల్లో తమ విద్యార్థులు ప్రతిభ చాటారని పాఠశాల ప్రిన్సిపాల్ పద్మజ, డీన్ నాగరాజులు తెలిపారు. బాస్విని, చరణ్‌లు 587 మార్కులు సాధించి ప్రథమస్థానంలో నిలిచారని అన్నారు. 12 మంది విద్యార్థులు 550 మార్కులు సాధించారని అన్నారు. విజేతలకు అభినందనలు తెలిపారు.

'బిఎస్‌జెఆర్' ప్రతిభ

టెక్కలి : బిఎస్‌జెఆర్ పాఠశాలలో బి.భావోజీ 531 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలిచారని పాఠశాల ప్రిన్సిపాల్ ఆర్.అనూప్‌కుమార్, ప్రమోద్ కుమార్‌లు తెలిపారు. పన్నెండు మంది విద్యార్థులు 500 పైబడి మార్కులు సాధించారని తెలిపారు. విజేత విద్యార్థులను అభినందలు తెలిపారు.

అమ్మఒడి పాఠశాల...

టెక్కలిలోని అమ్మఒడి పాఠశాలలో ఆతూరి ఖగేశ్వరరావు 574 మార్కులు సాధించి ప్రథమస్థానంలో నిలిచారని ప్రధానోపాధ్యాయులు బరాటం శ్రీనివాసరావు తెలిపారు. 550 మార్కులు పైబడి సాదించిన వారు ముగ్గురు ఉన్నారని తెలిపారు.

'నారాయణ' హవా

నరసన్నపేట: పది పట్టణంలోని నారాయణ స్కూల్ విద్యార్థులు అత్యధిక మార్కులు సాదించి సత్తా చూపించారు. వెలమల ఆదిత్య 594, జి.యామిని 594, పి.హర్షవర్ధన్ 591 మార్కులు సాధించారని ఎజిఎం ఐ.రమేష్, ప్రిన్సిపాల్ ఎ.రమేష్ తెలిపారు. 500 మార్కులకు పైబడిన వారు 81 మంది ఉన్నారని అన్నారు. విద్యార్థులకు డీన్ హరి, ఒఇ రామకృష్ణ, ఉపాధ్యాయులు అభినందించారు.

శ్రీజ్ఞానజ్యోతి...

పట్టణంలోని జ్ఞాన జ్యోతి హైస్కూల్‌లో శిమ్మ వెంకటేష్ 588, జి.పృథ్వీ 584, రేవతి 581 మార్కులు సాధించారని యాజమాన్యం బి.రామారావు, వి.బాష్కరరావు, సత్యం తెలిపారు. 550 మార్కులకు పైబడిన వారు 22 మంది, 500 మార్కులకు పైబడిన వారు 27 మంది ఉన్నారని అన్నారు.

గీతాంజలి

నరసన్నపేటలని గీతాంజలి హైస్కూల్‌లో డి.లిఖిత 585, బి.భార్గవి 583, పి.యోగేశ్వరి 582, పి.వంశీకృష్ణ 575 మార్కులు సాధించారని యాజమాన్యం శివ, శ్రీనివాస్ తెలిపారు. 550 పైబడిన మార్కులు సాధించిన 11 మంది, 500 మార్కులకు పైబడిన సాధించిన వారు 18 మంది ఉన్నారని అన్నారు.

'భవిత' విద్యార్థుల విక్టరీ

సూర్యగీతిక

ఆమదాలవలస : పది ఫలితాల్లో పట్టణంలోని భవిత పాఠశాల విద్యార్థులు తమ ప్రతిభను చాటారు. బి.సూర్య గీతిక 600 మార్కులకు గాను, 570 మార్కులు సాధించి పాఠశాలలో మొదటి స్థానంలో నిలిచింది. అలాగే పి.అనిల్‌కుమార్ 541, కె.యోగేంద్ర 541, బి.కార్తీక్ 516, ఎ.జనని 506, పి.భరద్వాజ్ 500 మార్కులు సాధించారు. మిగిలిన విద్యార్థులు ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులయ్యారు. ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను పాఠశాల డైరెక్టర్ సువ్వారి సునీత, కరస్పాండెంట్ సువ్వారి మురళీధర్‌రావు అభినందించారు.

భారతి...

సోంపేట : స్థానిక సంస్కార భారతి పాఠశాలలో 96 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు కరస్పాండెంట్ దాసు తెలిపారు. పాఠశాలకు చెందిన పి.మహేష్ మండల స్థాయిలో అత్యధికంగా 589 మార్కులు సాధించారని అన్నారు. కరస్పాండెంట్‌తో పాటు డైరెక్టర్ ఎన్.లీలావతి, ఆధ్యాపక సిబ్బంది అభినందనలు తెలియజేశారు.

'శ్రీనారాయణ' స్కూల్ ప్రతిభ

అర్జున్ జ్యోత్స్న యుగంధర్

రణస్థలం రూరల్: పది ఫలితాల్లో మండలంలోని కోష్ట కూడలి వద్ద ఉన్న శ్రీ నారాయణ స్కూల్ విద్యార్థి పల్లె హరి 588 మార్కులతో ప్రథమ స్థానం, నడిమివలస అర్జున్ 560 మార్కులతో ద్వితీయ స్థానం, మాగుపల్లి జ్యోత్స్న 553 మార్కులతో తతీయ స్థానం, గొర్లె యుగంధర్ 547 మార్కులతో నాలుగో స్థానం, ఉప్పాడ కార్తీక్ 538 మార్కులతో ఐదో స్థానంలో నిలిచారు. వీరికి పాఠశాల డైరెక్టర్ కెల్ల మంజుభార్గవి, కరస్పాండెంట్ కెల్ల గోవిందరావు, ప్రిన్సిపాల్ ఎస్.గౌరినాయుడు, ఉపాధ్యాయులు అభినందించారు.

సూర్య స్కూల్...

పది ఫలితాల్లో మండల కేంద్రంలోని సూర్య స్కూల్ విద్యార్థులు 77 మంది విద్యార్థులకు 44 మంది 500 మార్కులు దాటించారు. మిగతా అందరు వంద శాతం ఉత్తీర్ణులయ్యారు. వీరికి కరస్పాండెంట్ చింతపల్లి వీర వెంకటరావు, ప్రిన్సిపాల్ గురాల సత్యమణి, ఉపాధ్యాయ సిబ్బంది అభినందించారు.

సత్తా చాటిన 'గీతాంజలి'

తేజస్వరూప్ స్పందన రచన

జలుమూరు: పది పరీక్షా పలితాల్లో మంలంలోని తిమడాం గీతాంజలి విద్యార్థులు సత్తా చాటారు. 44 మంది హాజరు కాగా, 44 మందీ ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ రామచంద్రరావు తెలిపారు. ఇందులో 570 మార్కులు సాధించి ఎం.తేజస్వరూప్ ప్రథమ స్థానంలో నిలువగా, పి.స్పందన 563 మార్కులతో ద్వితీయ స్థానం, 562 మార్కులతో వై.రచన తృతీయ స్థానంలో నిలిచారని చెప్పారు. శతశాతం ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులందరికీ ప్రిన్సిపాల్‌తో పాటు ఉపాధ్యాయులు అభినందించారు.

పుష్పగుచ్ఛం అందజేస్తున్న లీలాకోదండరావు

'సాయి వినీత్' విజయకేతనం

వజ్రపుకొత్తూరు : మండలంలోని పూండి గోవిందపురంలోని సాయి వినీత్ విద్యార్థులు పదో తరగతి పరీక్ష ఫలితాల్లో విజయకేతనం ఎగరవేశారు. కె.సాయి లిఖిత 587 మార్కులు సాధించగా, కె.జాహ్నవి 585 మార్కులు సాధిం చింది. శతశాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని పాఠశాల డైరెక్టర్ డాక్టర్ సిహెచ్.లీలాకోదండరావు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపాల్ అన్నెపు కైలాసరావు, ఉపాధ్యాయులు అభినందించారు.

మెరిసిన 'అరుణోదయ'

స్రవంతి, మోక్షిత, రాకేష్

జలుమూరు: పది పరీక్షా ఫలితాల్లో అరుణోదయ విద్యాలయ సంస్థ నుంచి 46 మంది విద్యార్థులు హాజరు కాగా, 45 మంది ఉత్తీర్ణత సాధించినట్లు ఆ సంస్థ కరస్పాండెంట్ కూన వెంకటప్పలనాయుడు తెలిపారు. ఇందులో 579 మార్కులు సాధించి కోర్ను స్రవంతి ప్రథమ స్థానంలో నిలిచారని అన్నారు. 578 మార్కులు సాధించి దామ మోక్షిత ద్వితీయ స్థానంలోనూ, 576 మార్కులతో రెడ్డి రాకేష్ తృతీయ స్థానంలో నిలిచారన్నారు.

సత్తాచాటిన 'నారాయణ'

స్రవంతి (591)

శ్రీకాకుళం అర్బన్ : నారాయణ స్కూల్లో పదో తరగతి చదువుతున్న జి.స్రవంతి 591 మార్కులు సాధించి స్కూల్‌లో ప్రథమ స్థానాన్ని దక్కించుకుంది. నగరంలోని మధురానగర్‌లోని నారాయణ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో ఆమె చదివారని ప్రిన్సిపాల్ బెహరా భాస్కర్ తెలిపారు.

'శ్రీచైతన్య' విజయ విహారం

అభినందిస్తున్న ప్రిన్సిపాల్ రాంప్రసాద్

పది పరీక్షా ఫలితాల్లో నగరంలోని మహాలక్ష్మి నగర్ సమీపాన ఉన్న శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు పైడి తనూజ, మైలవరపు వివేక్‌లు 594 మార్కులు సాధించారు. అలాగే జామి అక్షయ 593 మార్కులు పైల రాహుల్, పల్లి ప్రత్యూష 591 మార్కులు, మార్పు అక్షర, కోరాడ అభిషేక్, బస్వాశ్రీలు 590 మార్కులు సాధించారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆర్.రాంప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా సూల్ విద్యార్థులను అభినందించారు.

జెవై స్కూల్ ప్రతిభ

అనుదీప్, 592, సహస్ర, 591

నగరంలోని జెవై స్కూల్లో చదవుతున్న రఘుపాత్రుని అనుదీప్ పది ఫలితాల్లో 592 మార్కులు సాదించి స్కూల్‌లో అగ్రబాగాన నిలిచాడు. ద్వితీయ స్థానంలో బగాది సహస్ర 591 మార్కులతో నిలిచింది. అలాగే నర్తు శృతి 589, సంపతిరావు మృదులిక 583, కరణం హర్షిత 582, మద్దిల సమీర యాదవ్ 582 మార్కులు సాధించినట్టు స్కూల్ యాజమాన్య ప్రతినిధి శంకర్ తెలిపారు.

'భాష్యం'లో ఉత్తమ ఫలితాలు

జ్యోతి (592)

నగరంలోని బాష్యం స్కూల్లో పది ఫలితాల్లో రాకోటి జ్యోతి 590 మార్కులు సాదించి అగ్రబాగాన నిలిచింది. స్కూల్ నుంచి పది పరీక్షకు 148 మంది విద్యార్థులు హాజరు కాగా, శత శాతం ఉత్తీర్ణత సాధించారు. వారిలో జ్యోతికి 590 రాగా, 550 పైగా మార్కులు సాధించిన వారు 13 మంది, 500 పైగా మార్కులు సాధించిన 52 మంది ఉన్నారని స్కూల్ ప్రిన్సిపాల్ ఆర్.సురేష్ తెలిపారు.

అభినందిస్తున్న మధుసూదన్

'విశాఖ' విజయకేతనం

నగరంలోని బ్యాం కర్స్ కాలనీలో ప్రియదర్శిని ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యాన నడుస్తున్న విశాఖ స్కూల్ పది పరీక్ష ఫలితాల్లో అద్భుత ఫలితాలు సాధించారు. వీరికి చైర్మన్ డాక్టర్ కె.మధుసూదన్, కరస్పాండెంట్ కె.సుజాత, హెచ్‌ఎం పి.రామారావు స్వీట్లు తినిపించి అభినందించారు. పొట్నూరు యశ్వస్విని 559, గొండు నీలమ 547 మార్కులు సాధించారు.

సాయి విద్యా మందిర్‌లో శతశాతం ఉత్తీర్ణత

శ్రీకాకుళం : పది తరగతి ఫలితాల్లో నగరంలోని శ్రీసాయి విద్యా మందిర్ విద్యార్థులు నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించారని ప్రిన్సిపాల్ బి.లక్ష్మణరావు ఒక ప్రకటనలో తెలిపారు. మీసాల భవ్యశ్రీ 582, జక్కా కోరమనాథ 574, కళ్యాణ రామచంద్రన్ 569 మార్కులు సాధించారని అన్నారు. 550 మార్కులు పైబడి 13 మంది, 500 మార్కులు పైబడి 24 మంది విద్యార్థులు, 450 మంది మార్కులు పైబడి 36 మంది, 400 మార్కులకు పైబడి 42 మంది, 400 మార్కుల్లో ఇద్దరు ఉన్నారని అన్నారు. ఉత్తీర్ణత సాధించిన విద్యార్థినీ విద్యార్థులకు, వారు తల్లిదండ్రులకు ప్రిన్సిపాల్ అభినందనలు తెలిపారు.

పరామర్శిస్తున్న చిన్న శ్రీను

వైస్ ఎంపిపికి పరామర్శ

ప్రజాశక్తి- లావేరు

మండల పరిషత్ ఉపాధ్యక్షుడు లుకలాపు శ్రీనివాసరావు తల్లి వరహాలమ్మ ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసుకున్న విజయనగరం జెడ్‌పి చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, చిన్న శ్రీను, ఒడిశా రాష్ట్రం పర్లాకిమిడి మాజీ ఎమ్మెల్యే కేంగవ సూర్యారావు పెదలింగలవలస వెళ్లి శ్రీనివాసరావును శనివారం పరామర్శించారు. ముందుగా వరలహాల్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. అలాగే పాతపట్నం నియోజకవర్గం టిడిపి నాయకులు మామిడి గోవిందరావు, చీపురుపల్లి ఎంపిపి ఇప్పలి అనంతరావు, జెడ్‌పిటిసి వలిరెడ్డి శ్రీనివాస్ నాయకుడు, ఎఎంసి చైర్మన్ జనార్ధన్, మండల ప్రత్యేక ఆహ్వానితులు రొక్కం బాలకృష్ణ, జెడ్‌పిటిసి మీసాల సీతంనాయుడు, రణస్థలం ఎంపిపి ప్రతినిధి పిన్నింటి సాయికుమార్, ఎచ్చెర్ల వైస్ ఎంపిపి జరుగుళ్ల శంకరరావు, మాడుగుల మురళీధరరావు, సనపల నారాయణరావు, లుకాలపు అనిలికుమార్, కంది నాని కూడా పరామర్శించారు.


నృత్యం చేస్తున్న కళాకారులు

అలరించిన సాంస్కృతిక నృత్యాలు

ప్రజాశక్తి- ఇచ్ఛాపురం

ఇచ్ఛాపురం గ్రామ దేవత సంబరాలు సందర్భంగా ఆలయ అభివృద్ధి కమిటీ ఏర్పాటు చేసిన సాంస్కృతి కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. శ్రీస్వేచ్ఛావతి అమ్మవారు సంబరాలు సందర్భంగా వెంకటేశ్వర మ్యూజిక్ అండ్ డాన్స్ అకాడమీ చిన్నారుల అద్భుత నృత్యాలు చేశారు. నాట్య గురువు శృతి పట్నాయక్, అకాడమీ అధ్యక్షులు వెంకటేశ్వర పట్నాయక్ ఆధ్వర్యాన 45 మంది చిన్నారులు అద్భుతంగా నృత్యం చేశారు. ఇందులో కాంతార నృత్యాలు అందరినీ ఆకట్టుకుంది. అమ్మవారి ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు చిన్నారులకు అభినందించి సత్కరించారు. కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

సచివాలయాలతో సేవలు సులభతరం

శాసనసభ స్పీకర్ సీతారాం

ప్రజాశక్తి- సరుబుజ్జిలి

సచివాలయాలతో ప్రజలకు సేవలు సులభతరమయ్యాయని శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. మండలంలోని యరగాంలో తాత్కాలిక సచివాలయ భవనాన్ని శనివారం ప్రారంభించారు. ముందుగా గ్రామంలోని టిడిపి పార్టీకి చెందిన మాజీ సర్పంచ్ కింజరాపు సురేష్ తన అనుచరులతో కలిసి స్పీకర్ సమక్షంలో వైసిపిలోకి చేరారు. అనంతరం మాట్లాడుతూ యరగాం – తెలికి పెంట మధ్య నాలుగు కిలోమీటర్ల దూరం ఉండడంతో ప్రజలు సచివాలయానికి తెలికిపెంట వెళ్లడానికి పడుతున్న ఇబ్బందులను తన దృష్టికి వచ్చిందన్నారు. దీంతో ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి సమస్యను పరిష్కరించడంతో సచివాలయాన్ని గ్రామంలో ఏర్పాటు చేశామని అన్నారు. మండలంలోని మతలబుపేట ఎంపిటిసి పరిధిలో మతలబుపేట, గోనెపాడుల్లో ఏర్పాటు చేసుకోగలిగామన్నారు. గతంలో మాదిరి సంక్షేమ పథకాల కోసం కాళ్లరిగేలా నాయకులు, ప్రభుత్వ కార్యాలయాలు చుట్టూ తిరిగేవారని, ఇప్పుడా పరిస్థితి లేదని అన్నారు. అధికారులను తిట్టడమే ఓ పనిగా పెట్టుకుని బెదిరించడమే ఆయన నైజమని, అటువంటి వ్యక్తి నియోజకవర్గానికి అవసరమా? అని టిడిపి జిల్లా అధ్యక్షులు కూన రవికుమార్‌ను ఉద్దేశించి అన్నారు. కార్యక్రమంలో యువజన విభాగం ప్రధాన రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వెంకట చిరంజీవి నాగ్, జలుమూరు మాజీ ఎంపిపి బగ్గు రామకృష్ణ, ఎంపిపి ప్రతినిధి కె.వి.జి.సత్యనారాయణ, జెడ్‌పిటిసి సురవరపు నాగేశ్వరరావు, సర్పంచ్ రావాడ వాగ్దేవి, మార్కెట్ కమిటీ చైర్మన్ బేవర కృష్ణవేణి, వైసిపి మండల పార్టీ అధ్యక్షుడు బెవర మల్లేశ్వరరావు, జిల్లా పరిషత్ సిఇఒ వెంకట్రామన్, జిల్లా పంచాయతీ అధికారి పి.రవికుమార్, జిల్లా సచివాలయాల నోడల్ ఆఫీసర్ వాసుదేవరావు, ఎంపిడిఒ మురళీమోహన్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న స్పీకర్ సీతారాం

కూన రవికుమార్ భూ కబ్జాలపై విచారణ

వైసిపి ప్రచార విభాగం జోనల్ ఇన్‌ఛార్జి చింతాడ రవి

చింతా రవి

ఆమదాలవలస : తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు కూన రవికుమార్ భూకబ్జాలపై ముఖ్యమంత్రి కార్యాలయం విచారణకు ఆదేశించిందని వైసిపి ప్రచార విభాగం జోనల్ ఇన్‌ఛార్జి చింతాడ రవికుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. విచారణకు ఆదేశించిన కాపీలు ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి తనకు అందినట్లు పేర్కొన్నారు. విశాఖపట్నం సిటీలో మురళి నగర్ వద్ద గల కప్పరాడకొండ సర్వే నంబరు 9/5లో ఉన్న ప్రభుత్వ భూమి 2.5 ఎకరాలను రవికుమార్ విప్‌గా ఉన్న సమయంలో అక్రమంగా ఆక్రమించారని, దాని విలువ మార్కెట్లో వంద కోట్లు ఉంటుందని అన్నారు. ఈ విషయంపై గతంలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి స్వయంగా తాను ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ విషయమై ముఖ్యమంత్రి కార్యదర్శి ధనుంజయ రెడ్డి కబ్జా విషయమై విచారణ జరిపించాల్సిందిగా రెవెన్యూ శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి, విశాఖ కలెక్టర్‌కు ఆదేశించారని తెలిపారు. అతని ఆదేశాల మేరకు రెవెన్యూశాఖ ప్రత్యేక కార్యదర్శి నుంచి ఈ నెల 3న విశాఖ కలెక్టర్‌కు భూ కబ్జా విషయమై విచారణ చేపట్టాలని ఆదేశాలు అందాయని అన్నారు. కబ్జాపై ఆదేశించిన ఉత్తర్వులు ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి తనకు అందాయని, అలాగే త్వరలో రవికుమార్ సాగించిన అక్రమ మైనింగ్ వ్యవహారాలపైనా విచారణ జరగనున్నదని తొందరలోనే ఆయన జైలుకు వెళ్లడం ఖాయమని తెలిపారు.

క్రికెట్ టోర్నీ ప్రారంభం

నౌపడ: నౌపడ జూనియర్ కాలేజీ మైదానంలో బొంగు రాజారెడ్డి జ్ఞాపకార్థంగా ఎఫ్‌సిసి ఆధ్వర్యాన నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్ శనివారం ఘనంగా ప్రారంభమైంది. రాజారెడ్డి పిల్లలు హర్షిత, హర్ష చేతుల మీదుగా ఈ టోర్నీని ప్రారంభించారు. మొదట జరిగిన మ్యాచ్లో మూలపేట జట్టు 30 పరుగులు తేడాతో గెలుపొందింది. నిర్ణీత 10 ఓవర్లకు 109 పరుగులు చేసిన మూలపేట, అనంతరం బ్యాటింగ్‌కు దిగిన ప్రత్యర్థి సీరపువానిపేట జట్టును 79 పరుగులకే కట్టడి చేసింది. ఎఫ్‌సిసి జట్టు సభ్యులు గాలి లక్ష్మణ్‌రెడ్డి, శివ, గిరి, అఖిల్, కూర్మారావు పాల్గొన్నారు.

టోర్నీని ప్రారంభిస్తున్న రాజారెడ్డి

మాట్లాడుతున్న గౌతు శివాజీ

మత్స్యకారులకు అన్యాయం చేస్తే ఊరుకోం

మాజీ మంత్రి గౌతు శివాజీ

ప్రజాశక్తి- వజ్రపుకొత్తూరు

మత్స్యకారులకు అన్యాయం జరిగితే ప్రత్యక్ష పోరాటం తప్పదని మాజీ మంత్రి గౌతు శివాజీ ప్రభుత్వానికి హెచ్చరించారు. మత్స్యకార భరోసా అవకతవకలపై మండలంలోని మంచినీళ్లపేట మత్స్యకారులతో శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మత్స్యకారులు తమకు జరుగుతున్న అన్యాయాన్ని శివాజీకి వివరించారు. మత్స్యకార నాయకుడు గుల్ల చిన్నారావు మాట్లాడుతూ ఈ ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటి నుంచి మత్స్యకారులపై వివక్షత కొనసాగుతుందని అన్నారు. నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి గౌతు శిరీష సహకారంతో ఎంపీ కింజరాపు రామ్మోహన్ నాయుడు ద్వారా అధికారులకు వినతిపత్రాలు అందజేశామని అన్నారు. వేట నిషేధ సమయంలో ఇస్తున్న దానిపై రాజకీయాలు తగదని హితవుపలికారు. మంత్రి అప్పలరాజు ప్రతీకారంతో ఆగిపోయిన మత్స్యకార భరోసాపై అధికారులతో మాట్లాడి న్యాయం చేస్తానని శివాజీ హామీనిచ్చారు. ఈ నెల 15న మత్స్యకార భరోసా అందజేయ కపోతే ప్రత్యక్ష కార్యాచరణకు సిద్ధమని పేర్కొన్నారు. మండల టిడిపి అధ్యక్షుడు మోహనరావు, ఉమామహేశ్వర రావు, పాపారావు, భాస్కరరావు, పట్టణ అధ్యక్షుడు నాగరాజు, ప్రధాన కార్యదర్శి నవీన్, దుర్యోధన, జోగ మల్లి పాల్గొన్నారు.

కుమారుడిని రక్షించబోయి...

విద్యుదాఘాతంతో తల్లి మృతి

ప్రజాశక్తి- బూర్జ

సుందరమ్మ మృతదేహం

మండలంలోని అన్నంపేటలో శనివారం విద్యుదాఘాతంతో అంపోలు సుందరమ్మ (40) అనే మహిళా అక్కడికక్కడే మృతి చెందింది. గ్రామస్తులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. అంపోలు సతీష్ అనే 11 ఏళ్ల అబ్బాయి విద్యుత్ బోర్డులో ప్లెగ్ పెడుతున్నాడు. ఆ బోర్డు నుంచి మంటలు చెలరేగాయి. దీంతో ఆ పక్కనే ఉన్న తల్లి సుందరమ్మ సతీష్ ప్రాణం రక్షించేందుకు కుమారుడిని పక్కకు నెట్టింది. ఆ సమయంలో విద్యుత్ షాక్‌కు గురై అక్కడిక్కడే మృత్యువాత పడింది. కుమారుడు రక్షించేందుకు తన ప్రాణాన్ని ఫణంగా పెట్టి ప్రేమ కుమారుడిని కాపాడింది. దీంతో అన్నంపేటలో విషాద ఛాయలు అలముకున్నాయి. అంతవరకు చుట్టుపక్కల వారితో సరదాగా గడిపి అంతలోనే సుందరమ్మ విద్యుదాఘాతంతో మృత్యుత పడడంతో కుటుంబ సభ్యులతో కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. ఈ ప్రమాదంలో సతీష్‌కు చిన్న చిన్న గాయాలు కావడంతో వైద్య సిబ్బంది వచ్చి ప్రథమ చికిత్స అందించారు. మృతురాలి భర్త రాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్‌ఐ అశోక్‌బాబు కేసు దర్యాప్తు చేస్తున్నారు. పోస్టుమార్టం కోసం పాలకొండ ఏరియా ఆస్పత్రికి తరలించారు.

వృద్ధురాలు మృతి

ప్రజాశక్తి- పలాస


వృద్ధురాలి మృతదేహం

స్థానిక రైల్వేస్టేషన్ వద్ద రైలు ఢీకొని గుర్తు తెలియని వృద్ధురాలు మృతి చెందినట్లు రైల్వే ఎస్‌ఐ షరీఫ్ తెలిపారు. మరుగుదొడ్లకు వెళ్లడానికి ప్లాట్‌ఫారం దాటుతుండగా ఈ ప్రమాదం చోటు చేసుకుందన్నారు. మృతదేహాన్ని పలాస ప్రభుత్వాస్పత్రికి తరలించామన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని, వివరాలకు పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని కోరారు.

ముమ్మరంగా వాహనాల తనిఖీ

జలుమూరు : మద్యం, సారా అక్రమ రవాణా నియంత్రణకు చర్యలు తీసుకుంటున్నట్లు కోటబొమ్మాళి స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో సబ్ ఇన్‌స్పెక్టర్ పి.ప్రభాకరరావు తెలిపారు. శనివారం చల్లవానిపేట వద్ద వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మద్యం, సారా తదితర నిషేధిత పదార్థాలను ఎవరైనా అక్రమంగా రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈయనతో పాటు పోలీస్ సిబ్బంది ఉన్నారు.

సత్తా చాటిన ప్రభుత్వ పాఠశాలలు

కవిటి : ప్రమీలకు స్వీట్ తినిపిస్తున్న ఎంఇఒ ధనుంజయ

ప్రజాశక్తి- పొందూరు

పొందూరు మండలంలోని పదో తరగతి పరీక్షలకు సంబంధించి శనివారం విడుదలైన ఫలితాల్లో పలు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఉత్తమ పలితాలను సాధించి తమ సత్తాను చాటారు. మండలంలోని ఎపి మోడల్ స్కూల్‌లో 97 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా, 86 మంది ఉతీర్ణులై 88.65 శాతాన్ని సాధించినట్లు ప్రిన్సిపాల్ హెచ్.ప్రభాకర్ తెలిపారు. అత్యధికంగా ఎం.మౌనిక 581, పి.నాగలక్ష్మి 568, ఎల్.వెంకటేష్ 563, పి.మౌనిక 562 మార్కులను సాధించినట్లు తెలిపారు.

కింతలి...

కింతలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 166 మంది విద్యార్థులకు గాను 159 మంది ఉత్తీర్ణులై 95.5 శాతం సాధించినట్లు ప్రధానోపాధ్యాయులు కె.ఎ.రాములు తెలిపారు. కె.జీవిత 588, బి.హారిక 585, ఎస్.హాసిని 583, ఎన్.శ్వేత 582 మార్కులను సాధించినట్లు తెలిపారు.

తోలాపిలో...

మండలంలోని తోలాపి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 34 మంది విద్యార్థులకు గాను 33 మంది పాసైనట్లు ప్రధానోపాధ్యాయులు కె.భూలక్ష్మి తెలిపారు. ఇందులో పాత్పని రాజేశ్వరి 568, ఇ.తులసి 543కి, పి.బాలకృష్ణ 532 మార్కులను సాధించినట్లు ఆమె తెలిపారు.

కొండములగాం ఎపి మోడల్...

రణస్థలం : రణస్థలం మండలం కొండములగాం ఎపి మోడల్ స్కూల్ పది ఫలితాల్లో విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. 97 మందికి గాను 96 మంది ఉత్తీర్ణత సాధించారని ప్రిన్సిపాల్ పి.శ్రీధర్ తెలిపారు. 550 మార్కులు దాటిన వారు 14 మంది, 500 మార్కులు దాటిన వారు 56 మంది విద్యార్థులని, ఫస్టు క్లాస్ 94 మంది, సెకండ్ క్లాస్ ఇద్దరు అని తెలిపారు. అత్యధిక మార్కులు రక్షిత 579, గంగోత్రి 576, భాను 572 మార్కులు సాధించినట్లు తెలిపారు.

లెంకపేట కస్తూరిబాలో 92 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ ఎస్.హైమావతి తెలిపారు. పరీకలకు 41 మంది హాజరు కాగా, 38 మంది ఉతీర్ణత సాధించినట్లు పేర్కొన్నారు. ఆట్లా పద్మశ్రీ 550 మార్కులు సాధించిందని తెలిపారు. విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

వజ్రపుకొత్తూరు : మండలంలోని గోవిందపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన దట్టి హర్షవర్ధన్ 580 మార్కులు సాధించి ప్రథముడిగా నిలిచారు. 500 పైచిలుకు మార్కులు సాధించిన విద్యార్థులను ప్రధానోపాధ్యాయుడు టి.లింగరాజు, పిఎంసి కమిటీ చైర్మన్ పాపారావు, ఉపాధ్యాయులు అభినందించారు. పాతటెక్కలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చెందిన మార్పు అలేఖ్య 571 మార్కులతో పాఠశాలలో మొదటి స్థానం నిలిచారు. 24 మంది విద్యార్థులు 500 కంటే ఎక్కువ మార్కులు సాధించారని ప్రధానోపాధ్యాయులు పద్మనాభరావు తెలిపారు. అక్కుపల్లి బిసి పాఠశాలకు చెందిన బలవర్ధన్ 583, దేవీప్రసాద్ 576 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ పాపారావు తెలిపారు.

ఇచ్ఛాపురం : ఇచ్ఛాపురం మండలం, మున్సిపాలిటీ పరిధిలో మొత్తం 16 పాఠశాలల్లో 1220 మంది పరీక్షలు రాయగా, 862 మంది ఉత్తీర్ణత సాధించడంతో 70.7 శాతం నమోదైంది. పురుషోత్తపురం పాఠశాలలో కె.విద్యారెడ్డి 583 మార్కులు సాధించి ప్రథమస్థానంలో నిలిచారు. ఈయనకు ఎంఇఒ అప్పారావు, వార్డు కౌన్సిలర్ సిగ్గు ప్రేమకుమార్, కౌన్సిలర్ ప్రతినిధి చాటల తిరుపతి అభినందించారు.

కవిటి : మండలంలోని జమేదారుపుట్టుగకు చెందిన పిట్ట ప్రమీల పదో తరగతి ఫలితాల్లో 581 మార్కులు సాధించి మండలంలో ప్రథమ స్థానంలో నిలిచింది. రాజపురంని ఎపి మోడల్ పాఠశాలలో చదువుతున్న ప్రమీల తండ్రి పిట్ట సుదర్శనరావు వ్యవసాయం చేస్తుండగా, తల్లి చంద్ర గృహిణి. ఈ సందర్భంగా ఎంఇఒ ధనుంజయ మజ్జి, కార్పొరేషన్ చైర్మన్ కృష్ణరౌలో ప్రమీలను అభినందించారు.

ఎపి మోడల్...

మండలంలోని రాజపురంలోని ఎపి మోడల్ స్కూల్ విద్యార్థులు పదో తరగతి ఫలితాల్లో సత్తా చాటారు. పాఠశాల 92.41 శాతం ఉత్తీర్ణత సాధించగా పాఠశాలకు చెందిన పి.ప్రమీల 581 మార్కులతో మండలంలో టాపర్‌గా నిలిచింది. బొరివంక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన సనపల రాఘవి (579), పొందల రోచర్మయి (576), బడగాల శ్రీచరణ్ (569) మార్కులు సాధించగా, స్థానిక ఎస్వీజెలో చదువుతున్న బెందాలం సింధు (571), దాసరి ప్రవీణ్ (554), సందీప్ రౌలో (550) మార్కులతో సత్తా చాటారు.

పలాస : పలాస మండలంలో ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలల్లో పదో తరగతి పరీక్షల్లో 84.84 శాతం ఉత్తీర్ణత సాధించారు. మండలంలోని 1557 మంది పరీక్షలు రాయగా, 1321 మంది ఉత్తీర్ణత సాధించారు. ప్రభుత్వ పాఠశాలలో 876 మంది పరీక్షలు రాయగా, 673 ఉత్తీర్ణత సాధించారు. ప్రయివేట్ పాఠశాలల్లో 681 మంది పరీక్షలు రాయగా, 648 ఉత్తీర్ణత సాధించారు. కాశీబుగ్గ శ్రీచైతన్య పాఠశాలలో చదువుతున్న వైశ్యరాజు హర్షిత రాజు 594 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచాడు. ప్రభుత్వ పాఠశాలలో కాశీబుగ్గ ఉన్నత పాఠశాలకు చెందిన బైరి లహరి 588 మార్కులు సాధించి ప్రభుత్వ పాఠశాలకు మండల టాపర్‌గా నిలిచింది. కాశీబుగ్గ ఉన్నత పాఠశాలలో 260 మంది విద్యార్థులు గాను, 194 మంది ఉత్తీర్ణత సాధించారు. వీరిలో 150 మంది ఫస్ట్‌క్లాస్‌లు సాధించారు. పలాస ఉన్నత పాఠశాలలో 218 మంది విద్యార్థులు గాను, 140 మంది ఉత్తీర్ణత సాధించారు. పాఠశాల టాపర్‌గా ఎన్.జయశ్రీ 574 మార్కులు సాధించింది. మండలంలోని బ్రాహ్మణతర్ల ఉన్నత పాఠశాలలో 109 మంది విద్యార్థులకు 83 మంది ఉత్తీర్ణత సాధించారు. తంగుడు జోషిక 575 మార్కులు సాధించి పాఠశాల టాపర్‌గా నిలిచింది. రెంటికోట ఉన్నత పాఠశాలలో 41 మంది విద్యార్థులు గాను 35 మంది ఉత్తీర్ణత సాధించారు. పి.గీతాంజలి 550 మార్కులు సాధించి పాఠశాల టాపర్‌గా నిలిచింది. రంగోయి ఉన్నత పాఠశాలలో 66 మంది విద్యార్థులు గాను 60 మంది ఉత్తీర్ణత సాధించారు. జి.రాహుల్ 578 మార్కులు సాధించి పాఠశాల టాపర్‌గా నిలిచాడు. బొడ్డపాడు ఉన్నత పాఠశాలలో 56 మంది విద్యార్థులు గాను, 52 మంది ఉత్తీర్ణత సాధించారు. బి.గేయ, టి.చరిష్మా 547 మార్కులు సాధించి పాఠశాల టాపర్‌గా నిలిచారు. పలాస మహాత్మా జ్యోతిరావు పూలే పాఠశాలలో 23 మంది విద్యార్థులు గాను, 21 మంది ఉత్తీర్ణత సాధించారు. జి.ఢిల్లీశ్వరి 558 మార్కులు సాధించి పాఠశాల టాపర్‌గా నిలిచింది. చిన్నబడాం ఉన్నత పాఠశాలలో 103 మంది విద్యార్థులు గాను, 88 మంది ఉత్తీర్ణత సాధించారు. గండెటి

జలుమూరు : సాయి లిఖిత్‌ను అభినందిస్తున్న ఎంఇఒ మాధవరావు

పవన్‌కుమార్ 547 మార్కులు సాధించి పాఠశాల టాపర్‌గా నిలిచాడు.

నందిగాం : నందిగాం 88 మందికి గాను, 81 మంది, పెద్దవారాపురం ఉన్నత పాఠశాలలో 24 మందికి, 24 మంది, లఖిదాసుపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 34 మందికి, 33 మంది, నరసిపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 32 మంది పరీక్ష రాయగా, 29 మంది, నౌగం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 31 మంది విద్యార్థులకు గాను, 22 మంది, హరిదాసుపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి 36 మంది హాజరుకాగా, 34 మంది, కవిటి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి 26 మందికి, 24 మంది, దిమ్మిదిజోల ఉన్నత పాఠశాల నుంచి 24 మంది గానూ, 21 మంది, కనితి ఊరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి 18 మందికి గాను 16 మంది, తురకలకోట ఉన్నత పాఠశాల నుంచి 16 మందికి, 15 మంది, కాపుతెంబూరు ఉన్నత పాఠశాల నుంచి 39 మందికి గాను, 38 మంది, తాళపత ఉన్నత పాఠశాల నుంచి 18 మందికి గాను, 15 మంది, తామరపల్లి ఉన్నత పాఠశాల నుంచి 38 మందికి గాను, 34 మంది, రౌతుపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి 13 మందికి, పది మంది, నందిగాం బాలికల గురుకుల పాఠశాల నుంచి 69 మందికి గాను, 62 మంది, కెజిబివిలో 39 మందికి గాను, 37 మంది, జయపురం ఆశ్రమ పాఠశాల నుంచి 39 మందికి, 37, ఎస్.ఎల్.పురం గిరిజన ఆశ్రమ పాఠశాల నుంచి 24 మందికి గాను, 19 మంది ఉత్తీర్ణత సాధించారు. మండల టాపర్‌గా నిలిచిన స్పందనకు ఎంపిపి నడుపూరు శ్రీరామ్మూర్తి, జెడ్‌పిటిసి మాజీ సభ్యులు కె.బాలకృష్ణారావు, ఎంఇఒ జి.సరసింహులు, ఎంపిడిఒ హెచ్.వి.రమణమూర్తి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వై.హరిబాబు, ఎంపిటిసి ప్రతినిధి ఎ.విష్ణు అభినందించారు.

నౌపడ : సంతబొమ్మాళి మండలంలో పది ఫలితాల్లో 83.2 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఇఒ జలుమూరు చిన్నవాడు తెలిపారు. డి.జి.పురానికి చెందిన సాధన ప్రియ 574, కింజరాపు కావ్యశ్రీ573, కొన్న చాందిని 562, కొల్లిపాడుకు చెందిన దక్కత శిరీష 558, నందుపల్లి శిరీష 551, జోగి ఝాన్సీ, చొక్కార లోకేశ్వరి 541, నౌపడకు చెందిన గిన్ని లిఖిత 558, గిన్ని ద్రాక్షాయని 557, సాహుకారి వింధ్య 556, కర్రి చందన 555 మార్కులు సాధించారని అన్నారు. నౌపడ ప్రభుత్వ పాఠశాల నుంచి గిన్ని లిఖిత 558 అత్యధిక మార్కులు సాధించారని తెలిపారు.

జలుమూరు: మండలంలోని వివిధ ప్రభుత్వ ఉన్నత, కెజిబివి, ఆదర్శ పాఠశాలల్లో చదివిన 533 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షకు హాజరు కాగా, 407 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఇఒ బమ్మిడి మాధవరావు తెలిపారు. కరవంజ ఆదర్శ పాఠశాలలో చదువుతున్న వాన సాయి లిఖిత్ 578 మార్కులు సాధించి మండలంలోని ప్రథమ స్థానంలో నిలిచరాని తెలిపారు. శ్రీముఖలింగం ఉన్నత పాఠశాలలో చదివిన కొత్తరౌతు సౌమ్య 573 మార్కులు సాధించి ద్వితీయ స్థానంలో నిలిచారు. 571 మార్కులు సాధించి చల్లవానిపేట ఉన్నత పాఠశాలకు చెందిన సూరి దేవి తృతీయ స్థానంలో నిలిచారు. ప్రథమ స్థానంలో నిలిచిన సాయి లిఖిత్ ఇంటికి ఎంఇఒ వెళ్లి స్వీట్లు తినిపించారు. నాలుగు ప్రయివేట్ పాఠశాలల్లో 191 మంది విద్యార్థులు హాజరుకాగా, 180 మంది విద్యార్థులు ఉత్తీర్ణులైనట్లు చెప్పారు.

జి.సిగడాం : ఆదర్శ పాఠశాలకు చెందిన పొగిరి ఇందు 582, మోక్షశ్రీ 569, కె.దేవి 566, ఎ.ఆర్.వసంతకుమారి 565 మార్కులు సాధించారు. 8 మంది విద్యార్థులు 550 మార్కులు, 25 మంది విద్యార్థులు 549 మార్కులు సాధించారు. వీరికి ప్రిన్సిపాల్ అన్నా సామ్యూల్ లంక అభినందనలు తెలిపారు.

కెజిబివిలో అలపాన భూమిక 549, ఆర్.కళ్యాణి 540, వై.శ్రావణి 517, ఎస్.ఇందు 509 మార్కులు సాధించారు. 37 మంది విద్యార్థులకు గాను 32 మంది విద్యార్థులు ఉత్తీర్ణులై 87 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ ఉషారత్నకుమారి తెలిపారు.

స్థానిక ఉన్నత పాఠశాల విద్యార్థులు కర్రి హేమసుందర్ 547, సాయి కిరణ్ 538, డి.బొండపల్లి నుంచి ఎం.వినయ్‌కుమార్ 559, కుమరావు హేమలత 531, నక్కి నక్షత 526, బాతువ నుంచి కళ మౌనిక 525, జమ్ము మిత్ర 511, జామి ధనలక్ష్మి 510, సంతవురిటి నుంచి కె.మౌనిక 553, బి.చందన 536, బి.మణికంఠ 510, దేవరవలస నుంచి ఎర్నేని ఇంద్రజ 536, ఎం.కేంద్ర 510, ఎందువ నుంచి ఏంచరెడ్డి మహశ్రీ 517, జి.సిగడాం బిసి బాలుర వసతి గృహంలో చదివి 17 మందిలో 16 మంది విద్యార్థులు, సంతవురిటి బిసి బాలుర వసతి గృహం విద్యార్థులు పది పరీక్ష రాయగా, పది మందీ ఉత్తీర్ణులయ్యారు.

శ్రీకాకుళం రూరల్ : శ్రీకాకుళం రూరల్ మండలం పెద్దపాడులో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల చదివిన పదో తరగతి విద్యార్థులు ఫలితాల్లో ప్రతిభ చూపారని ప్రిన్సిపాల్ యశోదలక్ష్మి తెలిపారు. 95 శాతం ఉత్తీర్ణతతో సాంఘిక సంక్షేమ శాఖ పరిధిలోని పాఠశాలల్లో జిల్లాలోనే తృతీయ స్థానం పొందినట్లు పేర్కొన్నారు. కొత్తూరు మండలం కలిగాంకు చెందిన నాస విష్ణు ప్రియ 580 మార్కులతో టాపర్‌గా నిలిచిందన్నారు. ఒమ్మి భవానికి 548 మార్కులు రాగా, చింతాడ సృజనకు 547 మార్కులు వచ్చాయన్నారు. పది మంది విద్యార్థులకు 500 మార్కులు దాటాయన్నారు. ఫలితాల సాధనకు కృషి చేసిన ఉపాధ్యాయులకు, విద్యార్థులకు అభినందించారు.

కోటబొమ్మాళి: పది ఫలితాల్లో రౌతు శ్యామ్‌సంధ్య 585 మార్కులు సాధించి మండల స్థాయిలో మొదటి స్థానాన్ని సాధించింది. బోయిన మోనీస 576 మార్కులు సాధించింది. మండలంలో 97 శాతం ఉత్తీర్ణత సాధించారని ఎంఇఒ కె.గోవిందరావు తెలిపారు.

ఆమదాలవలస : పట్టణంలోని లక్ష్మీనగర్ మున్సిపల్ హైస్కూల్ విద్యార్థులు పది ఫలితాల్లో విజయ దుందుభి మోగించారు. పేడాడ షణ్ముఖ వికాస్ 591 మార్కులు సాధించి పట్టణ టాపర్‌గా నిలిచాడు. పాతిన రాకేష్ 589, ఎం.అమృత 588, ఎం.సంజయ్ 588, సిహెచ్.ఇంద్రావతి, 587లు అత్యధిక మార్కులు సాధించారు. ఈ పాఠశాల నుంచి 257 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా, 204 మంది ఉత్తీర్ణులయ్యారు. 500 మార్కులు 63 మంది విద్యార్థులు సాధించారు.

బూర్జ : మండలంలోని 11 పాఠశాలల్లో 91.11 శాతం ఉత్తీర్ణత సాధించించారు. 8 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, గురుకులం, మోడల్ స్కూల్, కస్తూరిబా గాంధీ విద్యాలయాల్లో మంచి ఫలితాలను సాధించారు. ఎపిఎస్‌డబ్ల్యు ఆర్‌ఎస్ (గురుకుల) పాఠశాలలో 98 మంది విద్యార్థులు హాజరు కాగా, 96 మంది ఉత్తీర్ణులయ్యారు. ఓ.వి.పేట ఆదర్శ పాఠశాల మోడల్ స్కూల్ ద్వితీయ స్థానంలో నిలిచింది. వంద మందికి గాను, 98 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు.

నందిగాం : స్వీట్ తినిపిస్తున్న ఎంపిపి శ్రీరామ్మూర్తి

వజ్రపుకొత్తూరు : విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

లావేరు : మండలంలోని మురపాక జెడ్‌పి పాఠశాల నుంచి జ్యోతిప్రియ 570, తామడ మోడల్ పాఠశాలకు చెందిన ఇద్దరు కె.వైష్ణవి 571, కె.గాయత్రి 567, వెంకటాపురం నుంచి మీసాల మాధురి 571 మార్కులు సాధించారు.

టెక్కలి : మండలంలోని లింగాలవలస పాఠశాలలో ఎం.తరుణ్ 530 మార్కులు, నర్సింగపల్లి పాఠశాలలో ఎస్.ఒభద్య 548, తలగాంలో డి.ప్రవల్లిక 551, భూరగాంలో బి.సౌజన్య 451, బి.మైత్రి 451, చాకిపల్లిలో ఎం.సుస్మిత 568, టెక్కలి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో కె.రాము 556, పోలవరంలో బి.చంద్రశేఖర్ 554, రావివలసలో ఆర్.మనోజ్‌కుమార్ 568, భీంపురం ఆశ్రమ గిరిజన పాఠశాల ఎస్.శ్రీజ 536, సీతాపురంలో ఎ.వైష్ణవి 574, టెక్కలి బాలికోన్నత పాఠశాల్లో ఎ.గీత 554, మహత్మా జ్యోతీరావు పూలే బాలికల పాఠశాలలో డి.సేవిత 581, టెక్కలి గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఎస్.వర్మ 473 మార్కులు సాధించారు.

ఆదర్శ పాఠశాలలో వైశ్యరాజు సిందూజ 570, నౌపడా పవన్‌కుమార్ 569, కోట షాలినీ 567 మార్కులు సాధించి ప్రథమస్థానంలో నిలిచారని ప్రిన్సిపాల్ నౌపడ సింహాచలం తెలిపారు. 22 మంది విద్యార్థులు 500 మార్కులకు పైబడి 9 మంది ఉత్తీర్ణత సాధించారని అన్నారు.

కంచిలి : మండలంలోని ఎం.ఎస్.పల్లి మోడల్ పాఠశాలకు చెందిన జి.ధనలక్ష్మి 583 మార్కులు, జి.నందిని 583 మార్కులు, చాందిని 581 మార్కులు సాధించారు. పాఠశాలలో 99 మందికి గాను 94 మంది విద్యార్థులు ఉత్తీర్ణులైనట్టు ప్రిన్సిపాల్ తెలిపారు. కంచిలి గురుకుల పాఠశాలలో 49 మందికి గాను, 38 మంది ఉత్తీర్ణులై 78 శాతం ఉత్తీర్ణత సాధించారు. బి.హరిబాబు అత్యధికంగా 581 మార్కులు సాధించాడు. చాడపూడి కస్తూరిబా పాఠశాలలో 38 మందికి గాను, 33 మంది ఉత్తీర్ణులయ్యారు. జి.హారతి అత్యధికంగా 549 మార్కులు సాధించించారు. పెద్దశ్రీరాంపురం, గోకర్ణపురం ఉన్నత పాఠశాలలో 550 మార్కులకు పైబడి మార్కులు సాధించారు. ఫలితాల్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను ఎంఇఒ శివరాంప్రసాద్, ఉపాధ్యాయులు అభినందించారు.

పోలాకి : పది ఫలితాల్లో ఎపి మోడల్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ సాధించారని ప్రిన్సిపాల్ పైడి ప్రవీణ అన్నారు. తమ పాఠశాలలో జి.ప్రేమ్‌సాక్షి 584, కె.స్పందన 578, శిమ్మ స్వాతి 577, కైబాడ రోహిత్ 577 మార్కులు సాధించారని అన్నారు. 550 మార్కులు పైబడిన వారు 13 మంది, 500 మార్కులు పైబడిన వారు 49 మంది ఉన్నారని అన్నారు.

అలాగే మండలంలోని 12 ప్రభుత్వ పాఠశాలల్లో 86 శాతం ఉత్తీర్ణత సాధించారని ఎంఇఒ శ్రీనివాస్ పట్నాయక్ తెలిపారు. 588 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా, 509 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని తెలిపారు.

సోంపేట : సోంపేట మోడల్ స్కూల్‌లో 96 శాతం ఉత్తీర్ణ సాధించారు. సనపల కృష్ణసాయి దత్ 580 మార్కులు సాధించారు. ఎం.జి.పురం ఆశ్రమ పాఠశాలలో చదివి కైలాస్ 507 మార్కులు సాధించాడు. రాజాం కస్తూరిబా పాఠశాలలో 86 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎస్ఒ కాంతమ్మ తెలిపారు. మామిడిపల్లి పాఠశాలలో పొందర హాసిని 574, పాలవలస ఉన్నత పాఠశాలకు చెందిన సంగారు జీవిత 573, కర్తలపాలెం ఉన్నత పాఠశాల విద్యార్థిని లాభాల యామిని 566 మార్కులు సాధించారు.


మాట్లాడుతున్న జెడ్‌పి సిఇఒ వెంకట్రామన్

స్పందన ఫిర్యాదులను పరిష్కరించాలి

జెడ్‌పి సిఇఒ వెంకట్రామన్

ప్రజాశక్తి- జలుమూరు

ప్రతి సోమవారమూ నిర్వహించే స్పందనకు వచ్చిన ఫిర్యాదులను సత్వరం పరిష్కరించాలని జిల్లా పరిషత్ సిఇఒ ఆర్.వెంకట్రామన్ అన్నారు. మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లతో శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్పందనలో వచ్చే ఫిర్యాదులకు ఫిర్యాదుదారుడు సంతృప్తి చెందేలా సమాధానం ఇవ్వాలని సూచించారు. స్పందన ఫిర్యాదుదారుడుని కలిసి మాట్లాడి అతనితో ఫోటో తీసుకుని ఆ ఫొటోనూ అప్‌లోడ్ చేయాలని ఆదేశించారు. వేసవిలో గ్రామాల్లో తాగునీటి ఎద్దడికి చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామ పంచాయతీల అభివృద్ధికి ప్రణాళికలు వేసి అప్‌డేట్ చేయాలని డిసిఒ రవికుమార్ అన్నారు. గ్రామాల్లో జగనన్న స్వచ్ఛ సంకల్పం అమలుకు కార్యదర్శులు చొరవ చూపాలన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఒ జి.వి.రవి కుమార్, పంచాయతీ విస్తరణ అధికారి పి.ఉమామహేశ్వరరావు ఉన్నారు.

పరామర్శిస్తున్న కళావెంకటరావు

మాజీ మంత్రి కళా పరామర్శ

ప్రజాశక్తి- లావేరు

మండలంలోని పలు గ్రామాల్లో పలువురుని మాజీ మంత్రి కిమిడి కళా వెంకటరావు శనివారం పరామర్శించారు. తామడ పంచాయతీ రాయనింగరిపేటకు చెందిన టిడిపి కార్యకర్తలు గొర్లె సీతారాం, మీసాల రమణలు ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసుకున్న కళా వెంకటరావు మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించారు. చిగురుకొత్తపల్లి పంచాయతీ చెందిన బొంతుపేటకు చెందిన టిడిపి నాయకులు కెల్లా రమణ వదిన మృతి చెందారు. వారి కుటుంబాన్నీ పరామర్శించారు. ఈయన వెంట టిడిపి మండల అధ్యక్షులు ముప్పిడి సురేష్, ఎచ్చెర్ల ఎఎంసి మాజీ చైర్మన్ యినపకుర్తి తోటయ్యదొర, మాజీ ఎంపిపి మీసాల రమణ, జెడ్‌పిటిసి మాజీ సభ్యులు పి.మధుబాబు, ఆర్.ప్రకాశరావు, దారపురెడ్డి కూర్మారావు, గొర్లె శ్రీనివాసరావు, నడిమింటి చార్లెస్, గంట్యాడ మహేష్ ఉన్నారు.

వాడివేడిగా సర్వసభ్య సమావేశం

ప్రజాశక్తి- జి.సిగడాం

గ్రామ ప్రథమ పౌరుడని పిలిచే సర్పంచ్ ప్రమేయం, తీర్మానం లేకుండా గ్రామంలో పనులు ఎలా చేస్తారని, మా గ్రామంలోని అన్ని పనులూ ఎంపిటిసి పెత్తనం చేయడం ఏమిటని పాలఖండ్యాం సర్పంచ్ దారబోయిన రెయ్యమ్మ ఎంపిపి మీసాల సత్యవతి, జెడ్‌పిటిసి కాయల రమణలను నిలదీశారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి సత్యవతి అధ్యక్షతన శనివారం నిర్వహించిన మండల సమావేశం వాడివేడిగా సాగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ నీటి కుళాయిలు కావాలన్నా, గృహాలు మంజూరు చేయాలన్నా ఎంపిపి దన్నుతో తమ ప్రమేయం లేకుండా పనులు చేపట్టడం ఎంతవరకు సంజసమని మండిపడ్డారు. ప్రతి గ్రామంలోనూ సర్పంచ్ తీర్మానం లేకుండా ఇలాగే జరుగుతుందా? అని ప్రశ్నించారు. గ్రామంలో అంగన్వాడీ భవనం ఉందా? లేదా? అన్న విషయం అధికారులకు తెలియకపోవడం విడ్డూరంగా ఉందని అన్నారు. భవనం మంజూరు చేయడంలో అలసత్వం వహిస్తున్నారని,

ఎంపిపిని నిలదీస్తున్న పాలఖండ్యాం సర్పంచ్ రెయ్యమ్మ

పాఠశాలలో నిర్వహించడంతో చిన్నారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. అంగన్వాడీ భవనం మంజూరు చేయాలని కోరారు. అలాగే గ్రామంలో డ్రెయినేజీ, కాలువలు లేకపోవడంతో అపరిశుభ్రతతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అధికార పార్టీకి చెందిన నాగులవలన సర్పంచ్ బత్తుల స్వాతి నాయకలను ప్రశ్నించారు. చెత్త నుంచి సంపద కేంద్రాల బిల్లులు కొందరికే పడ్డాయని, రెండున్నరేళ్ల కిందట నిర్మించిన తమకు బిల్లు పడకపోవడానికి కారణమేమిటనిగొబ్బూరు సర్పంచ్ మహదాశ్యం చిన్నారావు అధికారులను ప్రశ్నించారు. అర్హులైన పలువురికి ఆసరా పింఛన్లు రావడం లేదని, దీనిపై అధికారులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీ కేంద్రాల్లో కార్యకర్తలు, ఆయాల పోస్టుల ఖాళీల వివరాలను ప్రభుత్వానికి పంపాలన్నారు. వృద్ధాప్యం, రోగులు, లేవలేని స్థితిలో ఉన్న లబ్ధిదారులకు బియ్యం పంపిణీకి ప్రత్యామ్నాయం చూడాలని సర్పంచ్ అల్లు జోగినాయుడు అధికారులను కోరారు. మడ్డువలస రిజర్వాయరు ద్వారా మండలంలో గ్రామాలకు రైతులకు ఖరీఫ్ కాలంలో పంటలను పండించేందుకు నీటిని అందించాలని, కాలువల్లో పూడికలు తీపించాలని పెంట గ్రామ ఎంపిటిసి మక్క శ్రీలత కోరారు. మండల సమావేశానికి రాని అధికారులపై చర్యలు తీసుకోవాలని ఎంపిటిసి మీసాల సాధ్విమణి కోరారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అహ్వానితుడు మీసాల వెంకటరమణ, వైస్ ఎంపిపిలు ఎం.స్వాధ్విమణి, తోలేటి వెంకటరావు, ఎంపిడిఒ ఎస్.శ్రీనివాసరావు, తహశీల్దార్ పప్పల వేణుగోపాలరావు, ఎఒ శారద, ఆర్‌డబ్ల్యుఎస్ ఎఒ బగాది భాగ్యలక్ష్మి, ఎపిఎం రెడ్డి రామకృష్ణ, ఎపిఒ సత్యనారాయణ, వెటర్నీరీ డాక్టర్ ఉప్పాడ సుమన్, విద్యుత్‌శాఖ ఎఇ తిరుపతిరావు పాల్గొన్నారు.

'కాకినాడ ఆదిత్య'లో టూరిజం క్లబ్

శ్రీకాకుళం అర్బన్: జిల్లాలో ఎన్నో ఆకర్షణీయ పర్యాటక ప్రదేశాలు ఉన్నాయని, వాటిని అభివృద్ధి పరిచేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సహకారంతో కృషి చేస్తున్నామని జిల్లా పర్యాటక అధికారి ఎన్.నారాయణరావు అన్నారు. నగరంలోని కాకినాడ ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ కె.శివశంకర్ శనివారం యువ టూరిజం క్లబ్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ సహకారంతో మిగతా అన్ని కళాశాలలో వీటిని స్థాపించే ప్రయత్నం చేస్తామన్నారు. డాక్టర్ యార్లగడ్డ గీతాశ్రీకాంత్, టూరిజం కౌన్సిల్ మెంబెర్ మాట్లాడుతూ భారత దేశంలో పర్యాటక రంగం అత్యంత వేగవంతంగా వృద్ధి చెందుతోందన్నారు. పర్యాటక రంగం వల్ల వ్యాపారాభివృద్ధి జరిగి ఆయా ప్రాంతాలు, ప్రభుత్వానికి ఆదాయ వనరులు సమకూరుతాయని అన్నారు. అలాగే యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు మెరుగుపడతాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పర్యాటక అభివృద్ధికి కృషి చేస్తున్నామని అన్నారు. ఈ నేపథ్యంలో యువ పర్యాటక క్లబ్‌ల ఏర్పాటు వల్ల పర్యాటక ప్రదేశాలకు విస్తృత ప్రచారం లభిస్తుందన్నారు. కార్యక్రమంలో సెట్‌శ్రీ సిఇఒ ఎల్.నాయుడు, అప్పలనాయుడు, సంతోష్ దూసి, శ్రీనివాసులు పాల్గొన్నారు.

వైసిపి నాయకుల దృష్టికి నియోజకవర్గ సమస్యలు

ప్రజాశక్తి - కొత్తూరు

విజయవాడ క్యాంప్ కార్యాలయంలో పాతపట్నం నియోజకవర్గం వైసిపి నాయకులు లోతుగెడ్డ తులసీవరప్రసాదరావు శుక్రవారం రాత్రి కలిశారు. వైసిపి కేంద్ర కార్యాలయం ఇన్‌ఛార్జి లేళ్ల అప్పిరెడ్డి, సోషల్ మీడియా ఇన్‌ఛార్జి సజ్జల భార్గవ్‌రెడ్డిలను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం పాతపట్నం నియోజకవర్గ సమస్యాలను వారి దృష్టికి తీసుకెళ్లారు. వారు సానుకూలంగా స్పందించారని తులసీవరప్రసాద్ తెలిపారు.

సైబర్ మోసాలపై అప్రమత్తం

ప్రజాశక్తి- ఆమదాలవలస

సైబర్ మోసాలపై ప్రతిఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని ఆర్థిక అక్షరాస్యత సిఎఫ్ఎల్ కో-ఆర్డినేటర్ చిగురుపల్లి వెంకటేష్ (చిన్ను) అన్నారు. పురపాలక సంఘంలోని 15వ వార్డులోని ఫాతినివారివీధిలో ఆర్‌బిఐ పథకంలో భాగంగా యూనియన్ బ్యాంకు సౌజన్యంతో ఎస్ఎస్‌టి స్వచ్ఛంద సంస్థ నిర్వహణలో భాగంగా ఆర్థిక అక్షరాస్యత అవగాహనా కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పలానా బ్యాంకు నుంచి మాట్లాడుతున్నామని ఎవరైనా ఫోన్లు చేసి మన బ్యాంకు అకౌంట్ వివరాలను అడిగితే సమాచారాన్ని ఇవ్వవద్దని సూచించారు. ఎటిఎంల్లో అపరిచితులకు డబ్బులు విత్ డ్రా చేసి పెట్టమని ఎటిఎం కార్డును ఇవ్వరాదని సూచించారు. అటల్ పెన్షన్ యోజన పథకంలో చేరితే అతితక్కువ పెట్టుబడితో వృద్ధాప్యంలో అధిక ప్రయోజనాలను పొందవచ్చని తెలిపారు. డిజిటల్ పేమెంట్స్ వల్ల కలిగే లాభాలను ప్రజలకు వివరించారు. రూపే, ఎటిఎం కార్డు వల్ల కలిగే ప్రయోజనాలను

అవగాహన కల్పిస్తున్న సిఎఫ్ఎల్ కోఆర్డినేటర్ వెంకటేష్

తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పలు ఇన్స్యూరెన్స్ పథకాలను గురించి విపులంగా ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో ఆర్‌పి శ్రీదేవి, స్వయం సహాయక సంఘ సభ్యులు, సిఎఫ్ఎల్ కౌన్సిలర్ రామారావు పాల్గొన్నారు.

నేడు రక్తదాన శిబిరం

రణస్థలం: స్థానిక ఇడదాసుల విద్యా ఆరోగ్య సేవా ఫౌండేషన్ ఆధ్వర్యాన ఆదివారం రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు ఫౌండేషన్ అధ్యక్షులు ఇడదాసుల తిరుపతిరాజు ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం తొమ్మిది గంటలకు రణస్థలం మండల కేంద్రంలోని సూర్య ఆస్పత్రి వద్ద రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నామని అన్నారు. యువకులు, సేవా ఫౌండేషన్ సభ్యులు పాల్గొని రక్తదానం చేయాలని కోరారు.

పరామర్శిస్తున్న సిపిఎం నాయకులు

సిపిఎం నాయకుల పరామర్శ

వజ్రపుకొత్తూరు : మండలంలోని సీతాపురానికి చెందిన పాత్రికేయుడు కుసుమూరి చలపతిరావు సోదరుడు వెంకటరావు ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. విషయం తెలుసుకున్న సిపిఎం నాయకులు టి.సూర్యనారాయణ, వైద్యులు దున్న కృష్ణారావు, మందస తహశీల్దార్ బడే పాపారావు, విలేకరులు శనివారం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ప్రమాదానికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు.

ఎంపీని కలిసిన 'కలమట'

కొత్తూరు : టిడిపి నాయకులు ఆదిరెడ్డి అప్పారావు, శ్రీనివాస్ అక్రమ అరెస్టులను మాజీ ఎమ్మెల్యే కలమట వెంకటరమణ ఖండించారు. ఈ మేరకు రాజమండ్రిలో ఎమ్మెల్యే ఆదిరెడ్డి భవాని, శ్రీకాకుళం ఎంపీ కింజరాపు రామ్మోహన్‌నాయుడులను దర్యాదపూర్వకంగా శనివారం కలిశారు. అక్రమ అరెస్టులకు భయపడేది లేదని, వారికి టిడిపి అండగా ఉంటుందని అన్నారు.

'టిడిపితోనే బిసిల అభివృద్ధి'

శ్రీకాకుళం అర్బన్ : బిసి తరగతులైన సగరకు రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా పైకి తీసుకురావడంలో చంద్రబాబు అందించిన సహకారం మరువలేనిదని టిడిపి సగర సాధికార రాష్ట్ర అధ్యక్షులు జంపన వీరశ్రీనివాస్ పేర్కొన్నారు. నగరంలోని టిడిపి కార్యాలయంలో సగర సాధికారిత విభాగం సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వైసిపి నాలుగేళ్ల కాలంలో బిసిలకు అన్యాయం చేశారరని ఆరోపించారు. టిడిపి జిల్లా అధ్యక్షులు కూన రవికుమార్ మాట్లాడుతూ టిడిపి హయాంలో బిసిల అభ్యున్నతికి ఎంతగానో తోడ్పాటు అందించారని అన్నారు. పిండి రామారావు, సగర సాధికార రాష్ట్ర మీడియా కో-ఆర్డినేటర్ గజ్జల గణేష్, పిండి రాము, అప్పన్న పాల్గొన్నారు.